నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com





## కర్నూలు | నంద్యాల

సోమవారం | 09 సెప్టెంబరు 2024 | పేజీలు 8

### వరద బాధితుల సహాయార్థం

# రూ.కోటితో 10వేల కిట్లు సిద్ధం

● మంత్రి టీజీ.భరత్,టీడీపీ జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి



మాట్లాడుతున్న మంత్రి టీజీ. భరత్, తిక్కారెడ్డి

**కర్నూలు, మేజర్ న్యూస్‌ప్రతినిధి:** విజయవాడ వరద బాధితులకు అందించేందుకు రూ.కోటితో 10వేల నిత్యావసర సరుకుల కిట్లు సిద్ధం చేసినట్లు రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్, తెలుగు దేశం పార్టీ కర్నూలు జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి తెలిపారు. ఆదివారం నగరంలోని మౌర్యఇన్‌లోని కార్యాలయంలో వారు మాట్లాడారు. కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే,

మిగతా 2లో

### పంచముఖుడిగా.. సుదర్శన చక్రధారియై

# భక్తులకు దర్శనం



పంచముఖుడిగా దర్శనిమిస్తున్న బొజ్జ గణపయ్య

- కనులపండువగా వినాయక చవితి ఉత్సవాలు
- పండుగ వాతావరణంలో సాంస్కృతిక కార్యక్రమాలు

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** పంచముఖుడిగా.. సుదర్శన చక్రధారిగా.. త్రిశూలం చేతబట్టి గజవాహన రూఢుడై ఆదినాయకుడు...విఘ్న నాయకుడు మండపాల్లో ఆశీనులై భక్తుల పూజలందుకుంటున్నారు. శనివారం వినాయక చవితి రోజున మండపాల్లో కొలువుదీరిన స్వామి వారికి భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. వినాయక చవితి ఉత్సవాలలో

మిగతా 2లో



- నగరంలో కొలువుదీరిన గణనాథులు
- వివిధ ఆకారాల్లో దర్శనమిచ్చిన బొజ్జ గణపయ్యలు
- నగరంలో కొలువుదీరిన 2,500ల వినాయక విగ్రహాలు
- ప్రారంభమైన గణేష్ నవరాత్రి ఉత్సవాలు

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** కర్నూలు నగరంలో బొజ్జ గణపయ్యలు కొలువుతీరాడు. వినాయక చవితి సందర్భంగా శనివారం వాడవాడలా కొలువుతీర్చారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. దేశంలోనే ఎక్కడా లేని విధంగా కర్నూలు నగరంలోని తుంగా తీరాన శ్రీలక్ష్మి నరసింహ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో 63అడుగుల మట్టి వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఈ వినాయకుడికి పూజలు నిర్వహించేందుకు నగర ప్రజలతోపాటు వివిధ గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తు తరలివస్తున్నారు. రాంబొట్ల దేవాలయంలో కొలువుతీరినగణనాథుడికి ప్రముఖులు, రాజకీయ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

మిగతా 2లో

# బోలో గణపతి బప్పా మోరియా







నగరంలో కొలువుతీరిన గణనాథులు

### ఉచిత ముసుగులో

# ఇసుకాసురులు

కాసులకోసం ఏలాంటి కక్కుర్తి పనులనైనా చేస్తాం.. డబ్బు కోసం గడ్డినైనా తింటాం.. ఇసుకనూ వదలం.. కూటమి వచ్చింది. కాబట్టి కాస్తయినా సంపాదించుకుంటామంటూ... మెక్కడానికి వెళ్ళి రోజుకోచోట అట్టే దొరికిపోతున్నారు. అయినా "నవ్వి పోదురు గాక మాకేంటి" అని నీతిమాలిన పనులు మాత్రం చేస్తూనే ఉన్న మన ఆదోని పాలకులపై సూర్య కథనం..




2లో

### చంద్రబాబు అరెస్ట్‌కు ఏడాది

● ఎన్నికల ముందు ప్రజా క్షేత్రంలో టీడీపీ ఘన విజయం

7లో



చంద్రబాబును తరలిస్తున్న దృశ్యం (ఫైల్‌ఫోటో)

# మల్లారెడ్డి కుంటకు గండి

- 200 ఎకరాల పంట నష్టం
- అధికారుల నిర్లక్ష్యంతో కుంటకు గండి



మల్లారెడ్డి కుంట నుండి ఉధృతంగా ప్రవహిస్తున్న నీరు

**చాగలమర్రి,మేజర్‌న్యూస్ :** గ్రామాల్లో రైతుల సౌకర్యార్థం కోసం, కుంటలు చెరువులు కాలువలు ప్రభుత్వం ఏర్పాటు చేస్తుంది. ఇందులో భాగంగానే మండల పరిధిలోని చిన్న పొంగలి గ్రామంలో తెలుగు గంగ సమీపంలోని మల్లారెడ్డి కుంటను అప్పట్లో ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ కుంట నుండి సమీపంలోని రైతుల బోర్లకు జలాలు పె రిగెందుకు కుంటను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కుంట అప్పుడు ప్రభుత్వం నీరు చెట్టులో భాగంగా పూడకతీత పనులు చేపట్టడం జరిగింది. గతంలో భారీ వర్షాల వల్ల నీరు పరిణామానికి మించి

మిగతా 2లో

# శ్రీశైలం డ్యామ్‌కు రెండు లక్షల క్యూసెక్కుల వరదనీరు



● ఎనిమిది గేట్ల ద్వారా కొనసాగుతున్న నీటి విడుదల

**శ్రీశైలం,మేజర్ న్యూస్:** కృష్ణానది పరివాహక ప్రాంతాల నుండి శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం కొనసాగుతుంది. జూరాల, సుంకేసుల ప్రాజెక్టుల ద్వారా 2,05,660 క్యూసెక్కుల వరద నీరు వచ్చి శ్రీశైలానికి చేరింది. జలాశయం పూర్తిస్థాయినీటిమట్టం 885 అడుగులు నీటి నిల్వ సామర్థ్యం 215.807 టీఎంసీలు కాగా ఆదివారం సాయంత్రానికి 883.40 అడుగులు నీటి నిల్వ సామర్థ్యం 206.9734

మిగతా 2లో

## వరద బాధితుల సహాయార్థం రూ.కోటితో 10వేల కిట్లు సిద్ధం

(మొదటి పేజి తరువాయి)

నియోజకవర్గ ఇన్‌చార్జిల, నాయకుల సహకరాంతో పదివేల కిట్లు తయారు చేసినట్లు తెలిపారు. ఒక్కో కిట్‌లో 5కేజీల బియ్యం, 1కేజీ కందిపప్పు, 1కేజీ చక్కెర, ఉప్మారవ్వ, కారంపొడి తదితర నిత్యావసర వస్తువులు ప్యాక్ చేసి పెట్టామన్నారు. రూ.కోటి ఖర్చుతో వీటిని తయారు చేసినట్లు తెలిపారు. మంగళవారం విజయవాడలో వీటిని అందజేయనున్నామన్నారు. వరద బాధితులను ఆదుకునేందుకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సహకారం అందించిన పార్టీ కార్యకర్తలు, దాతలుక ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## శ్రీశైలం డ్యామ్‌కు రెండు లక్షల క్యూసెక్కుల వరద నీరు

(మొదటి పేజి తరువాయి)

టీఎంసీలుగా నమోదైంది.వస్తున్న వరద ప్రవాహాన్ని అంచనా వేస్తూ ఎత్తివేస్తున్నారు.డ్యామ్ ఎనిమిది గేట్ల ద్వారా 2,19,096 క్యూసెక్కులు, కుడిగట్టు జల విద్యుత్ కేంద్రం విద్యుత్ ఉత్పత్తి ద్వారా 30,882 క్యూసెక్కులు,ఎడమ గట్టు భూగర్భ జల విద్యుత్ కేంద్రం ద్వారా 37,117 క్యూసెక్కులు మొత్తంగా 2,87,074 క్యూసెక్కుల నీటిని నాగార్జునసాగర్కు విడుదల చేశారు.

## బోలో గణపతి బప్పా మోరియా





(మొదటి పేజి తరువాయి)

నగరంలో ఈ ఏడాది పెద్ద పెద్ద విగ్రహాలను ఏర్పాటు చేశారు. నగరంలో మొత్తం 2,500ల వినాయక విగ్రహాలు కొలువుతీరినట్లు సమాచారం. మా విఘ్నాలన్ని తొలగించవయ్యా అంటూ భక్తులు పూజలు నిర్వహించారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రాధాన్యం - మంత్రి బి.సి

**బనగానపల్లెమేజర్,న్యూస్‌:** ప్రజా సమస్యల పరిష్కారానికే మొదటి ప్రాధాన్యం ఇస్తున్నారు రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి ఆదివారంనాడు స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నంద్యాల జిల్లా నలుమూలల నుంచి వచ్చిన వివిధ వర్గాల ప్రజలు, నాయకులు, కార్యకర్తల సమస్యలపై వినతీపత్రాలు స్వీకరించి న్యాయం జరిగేలా చూస్తానని హామి ఇస్తున్నారు. ఈ సందర్భంగా మంత్రి బి.సి మాట్లాడుతూ తాను ఎంతో బిజీగా ఉన్నా రాష్ట్ర మంత్రిగా ఎంతో బాధ్యతతో ముడిపడిన పదవిలో ఉన్న ప్రజా సమస్యల పరిష్కారానికే మొదటి ప్రాధాన్యం ఇస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడుపుతామని ప్రజా సమస్యలను పరిష్కరిస్తామని ఆయన హామి ఇచ్చారు.



వినతీపత్రాలు స్వీకరిస్తున్న మంత్రి బి.సి

## చీకటి రోజుకు నేటితో ఏడాది పూర్తి

**-అరెస్టు ఆందోళనలతో ముగ్గురు కార్యకర్తలు గుండె ఆగి మృతి**



**గోనెగండ్ల,మేజర్ న్యూస్:** చీకటి రోజుకు ఏడాది పూర్తి అయిందని సీఎం టీడీపీ అధినేత చంద్రబాబునాయుడిని అక్రమంగా అరెస్టు చేసి నేటి తెల్లవారుజాముకు ఏడాది పూర్తి అయిందని నియోజకవర్గ టీడీపీ మైనార్టీ సెల్ నాయకులు నూరహమ్మద్, మిన్నల్ల, కొత్తింటి పక్రుద్దీన్,మదీనా, పేటమాబు అన్నారు. అప్పటి వైసీపీ ప్రభుత్వం చంద్రబాబుకు రాష్ట్రంలో పెరుగుతున్న జనాధరణకు చూసి ఓర్వలేక నంద్యాలలో తెల్లవారుజామున స్కిల్ డెవల ప్మెంట్ కేసులో అక్రమంగా అరెస్టు చేశారని వారు అన్నారు. దీంతో మన దేశంలోనే కాక ఇతర దేశాలలోని తెలుగువారు, ఐటీ ఉద్యోగులు పలు విధాలుగా నిరసనలు తెలిపారని వారు అన్నారు. బాబుతో నేను సైతం అనే నినాదంతో వీధులు, వాడలు, గ్రామాలు నిరస నలతో మారుగు మోగి పోయాయి. రాష్ట్ర వ్యాప్తంగా పలువురు కార్యకర్తలు చంద్రబాబు అరెస్టుతో ఆందోళన చెంది మృతి చెందిన సంఘటనలు చోటు చేసుకున్నాయి. అందులో భాగంగా గోనెగండ్ల మండలంలో అలువాలులో టీడీపీ నాయకుడు వీరన్న, అగ్రహారంలో సుధాకర్నాయుడు, ఎర్రబాడులో కౌలుట్లయ్య గుండెపోటుతో మృతి చెందిన సంఘటనలు జరిగిన 52 రోజుల పాటు నిరసనలలో ఏపీ అట్టుడికిందని వారు తెలిపారు. చివరికి న్యాయం జరిగిందని చంద్రాబాబుకు బెయిల్ వచ్చిందని వారు తెలిపారు.

## పంచముఖుడిగా..సుదర్శన చక్రధారియై భక్తులకు దర్శనం

(మొదటి పేజి తరువాయి)



సుదర్శన చక్రం త్రిశూలధారిగా గణపయ్య

భాగంగా మండపాల వద్ద భక్తిపాటలు ఏర్పాటు చేయగా చిన్నారులు ఉత్సాహంతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. పట్టణంలో దాదాపు 500 వినాయక విగ్రహాలు ఏర్పాటు చేయడంతో పట్టణం అంతా ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. పట్టణంలోని సంజీవనగర్ రామాలయంలో భగవత్ సేవా సమాజ్ ఆధ్వర్యంలో శ్రీ పంచముఖ బృహచ్ఛద(అక్రూట్) మహాగణపతిగా దర్శనం ఇచ్చారు ప్రప్రధమంగా ఇంతవరకు ఎవరూ చేయని విధంగా 12వ మహాస్వరూపంగా దర్శనం ఇచ్చారు. అక్రూట్స్, జాపత్రి, దాల్చిన చెక్క, అనాసపువ్వు, మరాఠి మొగ్గ వంటి అతి విలువైన ద్రవ్యాలతో పంచముఖుడిగా భక్తులను అనుగ్రహించారు. శుభాన్ని ఆరోగ్యాన్ని ఏకాగ్రత్తను శక్తిని బుద్దిని ప్రసాదిస్తాడని నిర్వాహకులు సూరయ్య, శ్రీనివాస్ తెలిపారు. అలాగే పట్టణంలోని బైర్మల్‌వీధిలో ఏర్పాటు చేసిన సుదర్శన చక్రధారిగా త్రిశూలాన్ని ధరించగా స్వామివారికి పండితులు రమేశ్ ఆచార్యత్వంలో భక్తులు అర్చనలు చేశారు. నిర్వాహకులు బండి శేఖర్, పవన్‌కల్యాణ్, చైతన్యకుమార్ ఆధ్వర్యంలో శివారెడ్డి, శేఖర్, శ్రావణ్ బృందం ఆధ్వర్యంలో ఆంజనేయ స్వామి భజన చేశారు. అలాగే బాలాజీ కాంప్లెక్స్‌లో గజవాహనపై స్వామివారు ఆశీనులుగా నిర్వాహకులు కశెట్టి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో స్వామివారికి అర్చనలు చేశారు. అలాగే పొన్నాపురం గ్రామంలో శ్రీరుద్ర గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు ఆహ్వానం మేరకు, బుడగజంగాల కాలనీలో టీడీపీ ఇన్‌చార్జి జగదీష్ ఆధ్వర్యంలో వినాయక మహోత్సవాలలో, నూనెపల్లె అమ్మవారిశాల వద్ద శ్రీగపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో టీడీపీ యువ నాయకులు ఫయాజ్ పాల్గొని పూజలు చేసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయుల ముఖ్య పండుగలలో వినాయక చవితి ఒకటని తల్లి రక్షణకు ప్రాణమిచ్చి మాతృవాఖ్య పరిపాలకుడిగా నిలిచి తల్లిదండ్రులే విశ్వరూపమని తెలియజేసిన వినాయకుడు పూజనీయుడన్నారు. ఆయన ఆశీస్సులు తీసుకున్న తరువాత ఏ కార్యం అయినా విజయవంతం అవుతుందన్నారు. ఈకార్యక్రమాల్లో మంజులసుబ్బరాయుడు, రవికుమార్, రామకృష్ణ, జయకృష్ణ, నాగరత్నమ్మ, గోవిందరాజు, నాగేశ్వరరావు, సుధాకర్, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.



గజవాహనంపై ఆశీనులై దర్శనమిస్తున్న స్వామివారు



స్వామివారిని దర్శించుకుంటున్న ఫయాజ్

## ఉచిత ముసుగులో ఇసుకాసురులు..

**– యధేచ్ఛగా తరలిపోతున్న ఇసుక...**

**ఆదోని, మేజర్ న్యూస్:**

ఆదోని అక్రమాల పుట్టలు రోజురోజుకు పెరిగిపోతునే ఉన్నాయి. మొన్న గరుసు.. నిన్న పిల్లలకోడిగుడ్లు.. నేడు అక్రమ ఇసుక తరుచూ అక్రమాలు కొనసాగుతూనే ఉన్నాయి.నిప్పులేనిదే పొగ రాదు అంటారు.పెద్దలు అసలు అక్రమాలు చేయకపోతే ఆడియోల రూపంలో ఎందుకు వెలుగులోకి వస్తున్నాయి. అవినీతి అక్రమాలు నియంత్రించాల్సిన అధికారుల చర్యలు శూన్యమయ్యాయి. ఆదోనిలో అవినీతి కార్యకలాపాలు కొనసాగుతూనే ఉన్నాయి. నీతిమాటలు చెప్పే నేతల అండతోనే ఈ పనులు జరుగుతున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి.

**ప్రతి ట్రాక్టర్‌కు రేటు.. :** ఆదోని నియోజకవర్గంలో అక్రమ ఇసుక తరలించే ట్రాక్టర్లు దాదాపు 200కుపైగా ఉన్నాయి. కూటమిలోని ఓ నేత ఒక్కొక్క ట్రాక్టర్‌కు రేటు నిర్ణయించారు. ప్రతి రోజు ఇసుక తరలించే యజమానులు ఒక్క ట్రాక్టర్‌కు నెలకు రూ.10వేలు చొప్పున ఇవ్వాలని షరతుపెట్టారు. ట్రాక్టర్ యజమానులు రూ.10వేలు ఇవ్వకపోతే ఇసుక తరలించరాదని నిబంధన పెట్టారు. కోటకొండ వంక ప్రక్కన ఏనిమిది లక్షల నుంచి తొమ్మిది లక్షల రూపాయలకు పొలం కొని అక్కడ నుంచి ఇసుకను తరలిస్తున్నారు. సాంబగల్లు, చిన్న పెండేకల్లు, దొడ్డనగేరి, బసరకోడు గ్రామాల వారు అక్రమ ఇసుకను తరలిస్తున్నారు. గోనబావి, కపటి, పెద్ద పెండేకల్లు ట్రాక్టర్లు యధేచ్ఛగా ఇసుక తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. అయితే ట్రాక్టర్‌కు నెలకు రూ.10వేలు కాకుండా రూ.7వేలకు ఆ కూటమి నేత నుంచి బేరం కుదర్చుకున్నారు. ఈ విషయం తెలుసుకొన్న అధికార యంత్రాంగం ఏమి చేయలేక చేతులెత్తేసింది.

**మా దృష్టికి రాలేదు.. తహాశీల్దార్ :** ఆదోని తహాశీల్దార్ శివరాములును వివరణ కోరగా, అక్రమ ఇసుక తరలింపు విషయం ఇప్పటివరకు తన దృష్టికి రాలేదన్నారు. అక్రమంగా ఇసుక తరలించే వారిపై ప్రత్యేకంగా నిఘా ఉంచి చర్యలు తీసుకుంటానని తెలిపారు. ఎవ రైనా అక్రమ ఇసుక తరలిస్తున్నట్లు పట్టుపడితే వారిపై చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు.

## మల్లారెడ్డి కుంటకు గండి

(మొదటి పేజి తరువాయి)



పంట పొలాల్లోకి చేరిన మల్లారెడ్డి ఉధృతంగా ప్రవహిస్తున్న కుంటనీరు

ఉండడంతో ఆ కుంట తెగడం జరిగింది. గత ప్రభుత్వంలో తెగిన కుంటకు మరమ్మతు కోసం నిధులు ఏర్పాటు చేసి తెగినచోట మరమ్మతు చేయడం జరిగింది.ఏడాది వర్షాలు సరిగా కురువక, మల్లారెడ్డి కుంటకు నీరు లేక ఖాళీగా ఉన్నసమయంలో, ప్రభుత్వము తెలుగు గంగ ప్రధాన కాలువకు, సాగునీరు వదలడం తో అందులో ప్రవహించే సి పేజ్ వాటర్ మల్లారెడ్డి కుంటలోకి వదలడంతో, కుంట సామర్ధ్యానికి మించి నీరు చేరడం వల్ల ఆ కుంట ఆదివారం తెగిపోవడంతో, చిన్న వంగలి బైనపల్లి గ్రామాల చెందిన రైతులు పొలాల్లో కుంటనీరు చేరుకొని, వరిమొక్కజొన్న,పత్తి,అరటి, ఉద్యాన పంటలు నీట మునిగాయని రైతులు నరసింహారెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి,వీరబోయిన శేఖర్, నాగ శేషు, రామకృష్ణారెడ్డి, రాజశేఖర్ రెడ్డి, బొగ్గుల నరసింహారెడ్డి, నారాయణమ్మ తదితర రైతులు మల్లారెడ్డి తెగిపోవడం వల్ల చేతికందే పంట పొలాలు జలమ యమయాయని వాపోయారు. ఈ విషయంపై రైతు లు మాట్లాడుతూ తెలుగు గంగ ప్రధాన కాలువకు సామర్ధ్యానికి మించి నీరు ప్రవహిస్తున్న వల్ల, అందులో ఊటగా వచ్చే నీరు ను మల్లారెడ్డి కుంటకు తెలుగు గంగ అధికారులు మళ్లించారని ఈ నీరు ఎక్కువ రావడంవల్ల కుంటసామర్థ్యం తట్టుకోలేక తెగిపోవడం జరిగిందన్నారు. తెలుగు గంగ అధికారుల నిర్లక్ష్యంతోనే మల్లారెడ్డి కుంట గండి పడిందన్నారు. దీంతో కడప జిల్లాలోని క్రిస్టం పల్లె, చిన్న వంగలి గ్రామాలకు చెందిన రెండు వందల ఎకరాలలో పంట పొలాలలో నీరువచ్చిమునిగిపోయిందని వాపోయారు.జరిగిననష్టానికి బాధ్యత, సంబంధిత అధికారులు వహించాలన్నారు. తెగిన కుంటను మైనర్ ఇరిగేషన్ అధికారులు కానీ, తెలుగు గంగ అధికారులు గానీ పరిశీలించకపోగా, కుంట తెగిన విషయం తెలుపుతె తాము కుంటచెగిన చోట ఇసుక మూటలు వేయాల్నా అని నిర్లక్ష్యంగా మాట్లాడుతున్నారని రైతులు వాపోయారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మల్లారెడ్డి కుంటను పటిష్టంగా మరమ్మతులు చేసి కుంటకు సులేషన్ ఏర్పాటు చేయాలని కోరారు. తెగిన కుంటను తెలుగుదేశం నాయకులు నరేంద్ర కుమార్ రెడ్డి, అనిల్ కుమార్ రెడ్డి, సంజీవరెడ్డి, గురు శేఖర్ రెడ్డి, నర్సిరెడ్డిగ్రామ పెద్దలు పరిశీలించి అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.



# మహిళ హత్య కేసులో నిందితులు అరెస్టు

## ప్రతీకారం తీర్చుకొనేందుకు ఈ హత్య



**నందికొట్కూరు, మేజర్‌న్యూస్ :** నంద్యాల జిల్లా నందికొట్కూరు పట్టణంలో మారుతి నగర్ లో శాలూబి హత్య కేసులో నిందితులను కోర్టు ముందు హాజరు పరిచే విషయమై ఆత్మకూరు డిఎస్పి రామాంజుల నాయక్, నందికొట్కూరు రూరల్ సీఐ సుబ్రహ్మణ్యం లు ఆదివారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ ఈ నెల ఐదో తేదీ అర్ధరాత్రి శాలుబి ని అతి దారుణంగా నాటు తుపాకులతో కాల్చి, గొడ్డలితో నరికి చంపిన కేసులో మొత్తం ఆరు గురు నిందితులకు గాను ఐదు గురు నిందితులను అరెస్టు చేశామని, అందులో ఒకరు పరారీలో ఉన్నట్లు డీఎస్పీ తెలిపారు. మిగిలిన వారిని కోర్టు ముందు హాజరు పరుస్తామని తెలియజేశారు. హత్యకు గల కారణాలు 2015లో లక్ష్మీనరసింహ అలియాస్ చందు తండ్రి గజేంద్రను శాలుబి తన స్నేహితురాలు రేష్మాతో కలిసి బండరాయితో కొట్టి చంపిందని అందుకు ప్రతీకారం తీర్చుకునేందుకే చందు తన స్నేహితులు వెంకటరమణ, స్వాములు, మనోజ్, మరో మైనర్ బాలుడితో కలిసి తాగిన మైకంలో శాలుబి ని అతి దారుణంగా చంపారని పోలీసులు తెలిపారు. నిందితుల నుంచి రెండు నాటు తుపాకులు ,నాలుగు బులెట్లు ,ఒక గొడ్డలిని స్వాధీనం చేసుకున్నట్లు తెలియజేసారు. సంఘటన జరిగిన గంటల వ్యవధిలోనే కేసును ఛేదించి నందుకు సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో మిడ్తూరు ఎస్ఐ ఓబులేసు,బ్రాహ్మణ కొట్కూరు ఎస్ఐ తిరుపాలు,జూపాడుబంగ్లా ఎస్ ఐ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

చేయి చేయి కలుపుదాం....

# వరద బాధితులకు అండగా నిలుద్దాం

- శ్రీశైలం నియోజకవర్గ ప్రజలను కోరిన ఎమ్మెల్యే బుడ్డా
- నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే



విస్తృత స్థాయి సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** ప్రార్థించే పెదవులు కన్నా సాయం చేసే చేతులు మిన్నా అని, వరద ముంపుతో అతలాకుతలమై ఆకలి కేకలు వేస్తు నిస్సాహయ స్థితిలో ఉన్న విజయ వాడ వరద బాధితులకు చేయి చేయి కలిపి అండగా నిలుద్దామని శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, నియోజకవర్గ ప్రజలను కోరారు. ఆదివారం పట్టణ శివార్లలోని కొండాగార్డెన్‌లో శ్రీశైలం నియోజకవర్గ ఎన్డీఏ కూటమి విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజల, ఎన్టీఏ శ్రేణుల సహకారంతో విరాళాలు సేకరించి ముఖ్యమంత్రి సహాయ నిధికి తమవంతు సహకారం అందించి విజయవాడ బాధితులను ఆదుకుందామని అన్నారు. విజయవాడ ప్రజలు ఏ పరిస్థితిలో ఉన్నారో అందరికి తెలుసునని, వారికి అండగా నిలిచి కూటమి ప్రభుత్వం చేస్తున్న సేవలు అనిర్వచనీయమనే విషయం రాష్ట్ర ప్రజలకంతా తెలుసునని అన్నారు. పగలు రాత్రనక విజయవాడ వరద బాధితుల కోసం అవిశ్రాంతంగా పనిచేస్తు ఎప్పటికప్పుడు సహాయ చర్యలను ముమ్మరం చేస్తున్నామని అన్నారు. మానవత్వంతో బాధ్యతగా ప్రతి ఒక్కరు తమవంతుగా సాయం చేసేందుకు ముందుకు రావాలని, చేయి చేయి కలిపి వరద బాధితులకు అండగా నిలిచి దైర్యానిద్దామని ఆయన కోరారు. టిడిపి నియోజకవర్గ సమన్వయ కర్త బన్నూరు రామ లింగారెడ్డి, టిడిపి పట్టణ, మండల అధ్యక్షులు వేణుగోపాల్, శివప్రసా ద్ రెడ్డి, టిడిపి నాయకులు గోవిందరెడ్డి, కొప్పురపు రవిప్రసాద్, మైనా ర్టీ నాయకులు కలిముల్లా, రేడియం నూర్, అశోక్, అబ్దుల్లాపురం బాష, మల్లికార్జున, జనసేన పార్టీ నాయకులు శ్రీరాములు, నాగూర్ ఖాన్, సతీష్, రామ్మూర్తి, రాజారెడ్డి, మల్లికారుజన, మురళీ, నియోజక వర్గంలోని కూటమి నాయకులు, కార్యకర్తలుతదితరులు పాల్గొన్నారు.

# సమాజాభివృద్ధికి చదువే మూలం

## వయోజన విద్యాశాఖ ఉపసంచాలకులు వెంకటేశ్వర్లు



**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** సమాజ అభివృద్ధికి చదువే మూలమని వయోజన విద్యాశాఖ ఉపాసంచాలకులు ఎస్ వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడుతూ ప్రతి విద్యార్థి బాగా చదువుకొని ఉన్నత స్థాయి అందుకోవాలని తల్లిదండ్రుల ఆశయాన్ని నెరవేర్చి వారి ఖ్యాతిని పెంచేలా ఉండాలని అన్నారు సెలవు రోజుల్లో ఇంటిదగ్గర చదువురాని తల్లిదండ్రులకు అభ్యసన మెలకులను నేర్పించాలని తెలిపారు. అంతర్జాతీయ అక్షరాస్య దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థులకు వివిధ అంశాల్లో వకృత్వ వ్యాసరచన పాటల పోటీలను చదువుపై ప్రాధాన్యత చదువు ఉపయోగాలు చదువు వల్ల కలిగే ప్రయోజనాలను విషదీకరిస్తూ పోటీలు నిర్వహించడం జరిగిందని గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు మీ కార్యక్రమంలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ సిబ్బంది వయోజన విద్యాశాఖ సిబ్బంది విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# సైడ్ వాల్ ఏర్పాటు చేయాలి



**ఓర్వకల్లు మేజర్ న్యూస్ :** ఓర్వకల్లు మండలం గ్రామం జాతీయ రహదారికి ఆనుకొని ఉన్న బైరెడ్డి కాలనీకి సైడ్ వాల్ నిర్మాణం చేయాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బి నాగన్న అన్నారు. ఆదివారం ఉదయం కృష్ణాన రైతు ఎద్దుల పండ్లు కట్టుకొని పొలానికి వెళ్లడానికి కాలనీ నుండి జాతీయ రహదారి పైకి వెళ్తుండగా ప్రమాదవశాత్తు కాలువలోకి బండి పడిపోవడంతో ఎద్దులకు తనకు ఎటువంటి ప్రమాదం జరగకుండా చాకచక్యంతో తప్పించుకున్నాడని ఈ ప్రాంతంలో హైవే ఎత్తు ప్రాంతంలో ఉండి కాలనీ తగ్గుల ఉండడంతో వచ్చి పోయే వాహనాలు ఎప్పటికీ ఏదో ఒక రూపంలో ప్రమాదానికి గురజాతాయేమోనే ఆందోళన ప్రజా చెందుతున్నారని అన్నారు పరిశ్రమ హగ్గుగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఓర్వకల్లును గొప్పలుగా చెప్పడమే తప్ప స్థానికంగా ఉన్న ప్రజల సమస్యలపై దృష్టి పెట్టేవారే కరువైయ్యారని అన్నారు. సర్వీస్ రోడ్డు నిర్మాణం చేపట్టి పాత గ్రామానికి వెళ్లే కుందునదిపై బ్రిడ్జి ఏర్పాటు చేయాలని అదేవిధంగా మోడల్ స్కూల్ కస్తూర్బా స్కూల్ కు సిసి రోడ్ ఏర్పాటు చేయాలని అనేకసార్లు ప్రభుత్వానికి విన్నవించిన ఎవరు స్పందించడం లేదని వెంటనే సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో స్థానికులు తదితరులు పాల్గొన్నారు.




# వ్యక్తి హత్య



**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** నగరంలోని ఎల్కూరు బంగ్లాలో శనివారం రాత్రి లోకేష్(34) హత్యకు గురయ్యాడు. నిడ్జూరు గ్రామానికి లోకేష్ నగరంలోని వీకర్‌సెక్షన్ కాలనీలో నివాసముంటున్నాడు. శనివారం రాత్రి ఎల్కూరు బంగ్లాలలో అశోక్, జగదీష్ అనే వ్యక్తులు దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. స్థానికులు చికిత్స నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అయితే అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందాడు. లోకేష్ అశోక్ భార్యను ఇష్టానుసారంగా, అసభ్యకరంగా దుర్భాషలాడటంతో అతనిపై దాడి జరిగినట్లు సమాచారం. అశోక్, జగదీష్‌లు లోకేష్‌పై దాడి చేయడంతో అతనిపై దాడి చేయడంతో మృతి చెందాడు. లోకేష్ మెంటల్‌గా ప్రవర్తిస్తూ పలువురిని హింసించేవాడని స్థానికులు, పోలీసులు తెలిపారు. మృతుడి అక్క ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు 4వ పట్టణ పోలీసులు తెలిపారు.

# వర్షాలకు కూలిన మూడు మట్టి మిద్దెలు

## దాదాపు మూడు లక్షలు ఆస్తి నష్టం



**వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని లింగాలపల్లి, వెల్దుర్తి గ్రామాలలో శనివారం ఆదివారం కురిసిన వర్షాలకు మూడు మట్టి మిద్దెలు కూలిపోయినట్లు బాధితులు తెలిపారు. వెల్దుర్తి పట్టణంలోని రెండో వార్డుకు చెందిన సువర్ణమ్మ మట్టి మిద్దె ఇల్లు కూలడంతో ఆ సమయంలో భర్త నాగేశ్వర్ రెడ్డి కుమారుడు నాగిరెడ్డి పరిగెత్తుకుని బయటకు రావడంతో వరండా, వంటగది పెద్ద పెను ప్రమాదం తప్పినట్లు అయిందన్నారు. దాదాపు లక్ష రూపాయలకు పైగా ఆస్తి నష్టం వాటిల్లినట్లు బాధితులు తెలిపారు. మండల పరిధిలోని లింగాలపల్లి గ్రామానికి చెందిన నాగరాజు, రాజులకు చెందిన మట్టి మిద్దెలు వర్షానికి కులాయి ఆ సమయంలో కుటుంబ సభ్యులు పొలం పనులకు వెళ్లడంతో భారీ పెను ప్రమాదం తప్పిందని బాధితులు తెలిపారు. దాదాపు ఒక్కొక్కరికి లక్షకుపై గానే నష్టం వాటిల్లినట్లు బాధితులు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బాధితులను ఆదుకోవాలని కోరారు.

# మూడు దుకాణాల్లో చోరీలు



**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** ఎమ్మిగనూరులో దొంగలు బీభత్సం సృష్టించారు. పట్టణంలో ప్రధాన కూడలిలో శివ సర్కిల్లో ఉన్న టైర్ల దుకాణం, బట్టల షాప్,కొరియర్ మూడు దుకాణాల్లో దొంగల చోరీ చేశారు. ఎప్పటిలాగా ఉదయం దుకాణాలు తెరవడానికి వచ్చిన యజమానులు షాప్ షట్టర్ తాళం పగలగొట్టి ఉండడం గమనించి వెంటనే స్థానిక పోలీసులు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకున్నారు. అర్ధరాత్రి సమయంలో దుండగులు షాపు షట్టర్ తాళాలు పగలగొట్టి దొంగలు లోపలికి చొరబడి మూడు దుకాణాల్లో మొత్తం దాదాపు మూడు లక్షల నగదు, కంప్యూటర్లు ఎత్తుకొని వెళ్లినట్టు గుర్తించారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# ఐచర్ వాహనం బోల్తా - డ్రైవర్ క్లీనర్లకు గాయాలు

**వెల్దుర్తి, మేజర్‌న్యూస్:** కర్నూల్ రోడ్డులో 44వ జాతీయ రహదారిపై అమెజాన్ హోటల్ ఎదురుగా కర్ణాటక రాష్ట్రానికి చెందిన కె ఏ , 52. బి 8412 ఐచర్ వాహనం హైదరాబాదు నుండి తమిళనాడు రాష్ట్రంలోని క్రిష్ణగిరికి మిషనరీ లోడుతో వెళుతూ అదుపు తప్పి శనివారం హైవేలో రోడ్డుపై అడ్డంగా బోల్తా పడడంతో డ్రైవరు, క్లీనర్‌కి స్వల్ప గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న వెల్దుర్తి హైవే పెట్రోలింగ్ పోలీసులు క్రేన్ సహాయం ద్వారా ఈ ఐచర్ వాహనాన్ని హైవే నుండి పక్కకు జరిపి రాకపోకలకు ఎటువంటి ఆటంకం లేకుండా పక్కకు వార ద్రోలారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**ప్యాపిలి, మేజర్ న్యూస్:** పోతుదొడ్డి గ్రామ సమీపంలో శనివారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో రాముడు(34) మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు వెల్దుర్తి పట్టణానికి చెందిన రాముడు పదేళ్ల నుంచి ఎన్ హెచ్ 44లో పనిచేస్తున్నాడు. మండల పరిధిలోని పోతు దొడ్డి వద్ద లారీ బ్రేక్ డౌన్ కావడంతో స్థానిక పోలీసులు ఎన్ హెచ్ 44 వారికి సమాచారం అందించారు. వారు అక్కడికి చేరుకొని క్రోన్సు పెడుతుండగా అదే రహదారిలో వెళ్తున్న లారీ అతివేగంగా వచ్చి రాముడిని ఢీకొంది. ఈ ప్రమాదంలో రాముడు మృతి చెందాడు. ఎన్ హెచ్ 44 సిబ్బంది అంబులెన్స్ లో డోన్ కు తరలించారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలు, కుమారుడు వున్నారు. మృతుడి భార్య వెంకటేశ్వరి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

# 10న జిల్లా టెన్నికాయిట్ జట్ల ఎంపికలు

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** జిల్లా సబ్ జూనియర్ టెన్నికాయిట్ జట్ల ఎంపిక పోటీలు ఈనెల 10న నిర్వహిస్తున్నట్లు జిల్లా కార్యదర్శి రమణ తెలిపారు. నగరంలోని గుడ్‌షెపర్డ్ స్కూల్ క్రీడా మైదానంలో ఈ పోటీలు జరుగుతాయన్నారు. 2010 ఏప్రిల్ తర్వాత పుట్టిన క్రీడాకారులు అర్హులన్నారు. పోటీలకు వచ్చే క్రీడాకారులు జనన ధృవీకరణ పత్రాలతో హాజరు కావాలన్నారు. మరిన్ని వివరాల కోసం 7981776081 నెంబరును సంప్రదించాలన్నారు.

## వినాయకుడికి ఎంపీ ప్రత్యేక పూజలు



పూజలు నిర్వహిస్తున్న ఎంపీ నాగరాజు దంపతులు

**కర్నూలు రూరల్, మేజర్‌న్యూస్:** వినాయక చవితి పండుగను ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు అన్నారు. కర్నూలు రూరల్ మండలం పంచలింగాల గ్రామంలోని ఆయన నివాసంలో ఏర్పాటు చసిన గణేష్ విగ్రహానికి శనివారం ఎంపీ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ వినాయక చవితి సందర్భంగా వరద బాధితులను ఆదుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందన్నారు. ఇక రానున్న రోజుల్లో రాష్ట్రంలో ఇలాంటి విపతులు రాకుండా చూడాలని గణేశుడిని కోరుకున్నట్లు తెలిపారు.

## రాష్ట్ర ప్రజలపై విఘ్నేశ్వరుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలి



వినాయకునికి ప్రత్యేక పూజలు చేస్తున్న టీడీపీ నాయకులు

**ఆలూరు, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో ప్రస్తుతం వరదలతో అల్లాడుతున్న ప్రజలకు విఘ్నేశ్వరుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి వైకుంఠం శివప్రసాద్ అన్నారు. ఆదివారం ఆలూరు పట్టణంలో కోయనగర్ లో వినాయక విగ్రహానికి ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వినాయక చవితి న దేశంలో ప్రతి ఒక్కరూ మత సామరస్యానికి ప్రతీకగా నిలిచిందని దేశంలో ప్రజలందరినీ ఐక్యమత్యంతో ఉంచే పండుగ వినాయక చవితి అని అన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా వినాయక చవితి ఉత్సవాలు



**తుగ్గలి, మేజర్‌న్యూస్:** మండలంలోని అన్ని గ్రామాల్లో వినాయక చవితి ఉత్సవాలను ప్రజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పగిడిరాయి గ్రామం లో ఆంజనేయస్వామి కట్టవద్ద ఏర్పాటు చేసిన వినాయకుడికి టీడీపీ నాయకులు నక్కల రామాంజ నేయులు, కుమారులు నక్కల దామోదర్, నక్కల రమేష్ కుటుంబ సభ్యులు పూజ చేసి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యాకమిటీ చైర్మన్ ఎం.గుండమ్మయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ రాము, నిర్వహకులు కె.బలరాముడు, కె.రంగన్న, ఎం.మధులు పూజలు చేశారు. బోడబండ వీధిలో ఏర్పాటు చేసిన విగ్రహం వద్ద సర్పంచ్ సౌజన్య, సర్పంచ్ గౌరవసలహదారుడు బోడబండ హనుమంతులు, మసీదు కట్ట వద్ద ఏర్పాటు చేసిన వినాయకుడి మండపంలో టీడీపీ నాయకులు డీలర్ సుంకన్న, నిర్వహకులు అల్లిపీరా, హనుమరాజు లక్ష్మన్న, వీరాంజనేయులు, నాగరాజు, రంగస్వామిలు పూజలు నిర్వహించారు. శభాష్‌పురం గ్రామంలో ఏర్పాటు చేసిన మండపంలో స్థానిక టీడీపీ నాయకులు గంగసాని మోహన్, పోలీసు అసోసియేషన్ రాష్ట్ర నాయకులు టి.పెద్దయ్య పూజలు చేశారు. మండపాల వద్ద యువతీ, యువకులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. పత్తికొండ రూరల్ సీఐ పులిశేఖర్, తుగ్గలి ఎస్ఐ క్రిష్ణమూర్తిల ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు నిర్వహించారు.

## నగర పాలకలో కొలువుదీరిన మట్టి గణనాథుడు



పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్:** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరిం చుకొని నగర పాలక సంస్థ కార్యాలయ ఆవరణలో గణనాథుడు కొలువుదీరాడు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండలం లో పర్యావరణ పరిరణలో భాగంగా 9అడుగుల మట్టి వినాయకుడిని సిబ్బంది ఏర్పాట చేశారు. నగర మేయర్ బి.వై.రామయ్య, కమిషనర్ పివి.రామలింగేశ్వర్ ప్రథమ పూజలు చేశారు. మేనేజర్ చిన్నరాముడు, కార్యదర్శి నాగరాజు, సూపరింటెండెంట్ ప్రసాద్, సీనియర్ అసిస్టెంట్లు జిఎం.శ్రీకాంత్, రామక్రిష్ణ, జూనియర్ అసిస్టెంట్లు కుమార్, శంకర్, తిమ్మప్ప, పరశురాం, డీపీవోలు ఉమేష్, లోకేష్, మోహన్ పాల్గొన్నారు.

## డీసీసీ అధ్యక్షునిగా పరిగెల మురళీక్రిష్ణ

### నగర అధ్యక్షుడిగా జిలానీబాష



**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** కర్నూలు జిల్లా కాంగ్రెస్‌కమిటీ నూతన అధ్యక్షునిగా కోడుమూరు మాజీ ఎమ్మెల్యే, మాజీ తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులు పరిగెల మురళీక్రిష్ణ నియమితులయ్యారు. అలాగే నగర అధ్యక్షుడిగా జిలానీ బాష నియమితులైయ్యారు. పరిగెల మురళీక్రిష్ణ ని,జిలానీ బాషను అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే ఆదేశాల మేరకు నియమించారు. మురళీక్రిష్ణ ,జిలానీ బాషలు మాట్లాడుతూ మా మీద నమ్మకంతో అధ్యక్షులుగా నియమించినందుకు మల్లికార్జునఖర్గేకు, వైసీపీ రాష్ట్ర అధ్యక్షురాలు వై.ఎస్.షర్మిలాకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. జిల్లాలో పార్టీ నాయకులు, కార్యకర్తలను కలుపుకొని పార్టీని ముందుకు నడిపిస్తానన్నారు.



## అహోబిలంలో ఘనంగా స్వాతి వేడుకలు



**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన అహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో ఆదివారం శ్రీ లక్ష్మీనరసింహస్వామి జన్మనక్షత్రమైన వేడుకలు ఘనంగా జరిగాయి. నల్లమల అరణ్యంలో వెలసిన నవనరసింహులకు అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు తెల్లవారుజామున నుండే నవనారసింహు లను దర్శించుకునేందుకు కాలినడకన తరలి వెళ్లారు. జ్వాలా, అహోబిల, మాలోల క్రోడా, కారంజ భార్గవ, యోగానంద, చిత్రపట, పావన నరసింహస్వాములను దర్శించుకున్నారు. కాలినడకన స్వామి దర్శించుకునే భక్తుల కోసం పావన వరాహ అహోబిల యోగానంద తదితర క్షేత్రాలలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. దిగువ అహోబిలంలోని ఆలయ ప్రాంగణంలో ఉత్సవ మూర్తులైన శ్రీ పహ్లాద వరద స్వామి, శ్రీదేవి, భూదేవి అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించి ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాలచార్యులు, అర్చక బృందం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అందరం స్వామి వాళ్ళ ఎదుట సుదర్శన హోమం వేదమంత్రాలు మధ్య నిర్వహించారు. హోమంలో పాల్గొన్న భక్తులందరికీ కాటుకను, హోమరక్షలను అందజేశారు. ఈ స్వాతి వేడుకల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## హైడ్రా కూల్చిన బిల్డింగ్‌తో నాకు సంబంధం లేదు

**– పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి**



మాట్లాడుతున్న కాటసాని రాంభూపాల్‌రెడ్డి

**కల్లూరు, మేజర్‌న్యూస్:** హైదరాబాద్‌లో హైడ్రా కూల్చిన బిల్డింగ్‌కు నాకు ఎటువంటి సంబంధం లేదని పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి అన్నారు. ఆదివారం కల్లూరు పరిధిలోని తన నివాసంలో ఆయన విలేఖరుల సమావేశం నిర్వహించారు. నా స్థలంలో కాంపౌండ్‌వాల్ నిర్మించానన్నారు. మాకు ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా దౌర్జన్యంగా నిర్మాణాలు కూల్చారన్నారు. టీడీపీ నాయకులు కొంతమంది పని కట్టుకొని దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. తాను హైడ్రాను కోరుతున్నది ఒకటేనని, ఆధారం ఉంటే నోటీసులు ఎందుకు ఇవ్వకుండా కూల్చారన్నారు. నాకు సంబంధం లేని విషయాల్లో నా పేరు, నా అనుచరులు భూ కబ్జా చేస్తున్నారని ఆరోపణలు చేస్తున్నారన్నారు. రేవంత్‌రెడ్డి నాకు మంచి మిత్రుడు అన్నారు. కాలం ఇలాగే ఉండదన్నారు. రాజకీయ నాయకులు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలి అన్నారు. కొద్దిరోజులు పోతే ప్రజలతే తగిన సమాధానం చెబుతారన్నారు.

## రాష్ట్రంలో అంతర్జాతీయ క్రికెట్ మ్యాచ్‌లు జరిగేందుకు కృషి చేస్తా

**– ఎంపీ కేశినేని శివనాథ్**

**– ఏసీఏ అధ్యక్షునిగా ఎంపీ కేశినేని శివనాథ్ ఎన్నిక**

**– ప్రకటించిన రిటర్నింగ్ అధికారి నిమ్మగడ్డ రమేష్**

**– సీఎం సహాయ నిధికి రూ.కోటి విరాళం**




సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ కేశినేని శివనాథ్

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో ఇప్పటి వరకు ఇంటర్నేషనల్ క్రికెట్ మ్యాచ్‌లకు విశాఖ స్టేడియం ఒక్కటే వేదిక కాగా, మంగళగిరి, కడప స్టేడియాల్లో కూడా అంతర్జాతీయ క్రికెట్ మ్యాచ్‌లు జరిపించేందుకు కృషి చేస్తానని ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. ఏసీఏ ప్రత్యేక సర్వసభ్య సమావేశం ఆదివారం బందరు రోడ్డులోని లెమన్‌ట్రీ హోటల్‌లో జరిగింది. ఏసీఏ నూతన అధ్యక్షునిగా విజయవాడ ఎంపీ, కర్నూలు డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ కేశినేని శివనాథ్ ఎన్నికైనట్లు రిటర్నింగ్ అధికారి మాజీ ఎన్నికల అధికారి నిమ్మ రమేష్ తెలిపారు. సర్వసభ్య సమావేశం అనంతరం ఎంపీ కేశినేని శివనాథ్ మీడియాతో మాట్లాడారు. ఏసీఏ ఎన్నికలు ఏకగ్రీవంగా జరగడం శుభపరిణామన్నారు. పలు క్రికెట్ అసోసియేషన్స్‌లో ఎన్నికలు రాజకీయ జోక్యం ఉంటుందని, అలాంటిదేమీ లేకుండా ఈ ఎన్నికలు నిష్పక్షపాతంగా జరిగాయన్నారు. ఏసీఏ అధ్యక్షుడిగా వరద బాధితుల సహాయర్థం రూ.కోటి ఇచ్చేందుకు తొలి నిర్ణయం తీసుకుంటున్నట్లు తెలిపారు. ఏసీఏ సభ్యులతో కలిసి సీఎం చంద్రబాబుకు అందజేస్తామన్నారు. రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల్లో యువత అందరికీ క్రికెట్ వసతులు అందుబాటులో ఉండే విధంగా కృషి చేస్తామన్నారు. టాలెంట్ ఉండి అవకాశాలు అందుకోలేకపోతున్న క్రికెటర్లకు ఏసీఏ మద్ధతుగా నిలబడుతుందన్నారు. అనంతరం ఏసీఏ సభ్యులు ఎంపీ కేశినేని శివనాథ్‌ను అభినందించారు.

### వరద బాధితులకు సాయం చేసేందుకు

## ముందుకు రావడం అభినందనీయం : ఎమ్మెల్యే బుడ్డా

**– రూ. 50,116 విరాళం అందజేసిన ఆకుల సలాం బాష**



విజయవాడ వరద బాధితులకు ఎమ్మెల్యే ద్వారా విరాళం అందజేస్తున్న సలాం

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** వరద ముంపుతో అతలాకుతలమైన విజయవాడ వదర బాధితులకు తమవంతు సాయంగా విరాళం అందించేందుకు రియల్ ఎస్టేట్ వ్యాపారి ఆకుల సలాం బాష ముందుకు రావడం అభినందనీయమని శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డిని వేల్పనూరు గ్రామంలోని తన స్వగృహంలో కలిసి వరద బాధితుల సహాయం కింద రూ. 50,116ల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆకుల సలాం మాట్లాడుతూ బుడ్డా రాజశేఖర్ రెడ్డి కుటుంబం సేవకు మారుపేరని, ప్రజలు ఏ స్థితిలో ఉన్నా విషయం తెలిస్తే అక్కడ ప్రత్యక్షమై మేమున్నామని బాధితులకు అండగా నిలిచి ఆదుకునే ఏకైక కుటుంబం బుడ్డాది అని ఆయన స్పూర్తిగా తనవంతు సహాయాన్ని విజయవాడ వరద బాధితులకు అందజేయడం జరిగిందన్నారు. నియోజకవర్గ ప్రజల సంక్షేమమే ఊపిరిగా పాలన సాగిస్తు ప్రజల్లో ఉన్నత స్థానాన్ని సంపాదించుకున్న బుడ్డా కుటుంబమే తనకు స్పూర్తి దాయకమని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే తన ధ్యేయమని ప్రజల కోసం ఎక్కడికైనా వెళ్తానని, ఎంతకష్టమైన సాధించి తీరుతానని అదే తన నైజమని నియోజకవర్గ ప్రజలతో పాటు విజయవాడ బాధితులకు తనవంతు సహాయం చేయడం జరిగిందన్నారు. సలాం లాంటి వారు మంచి మనస్సుతో విరాళం అందించడం సంతోషకరమని , మనమంతా కలిసి విజయవాడ బాధితులకు అండగా నిలుద్దామని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు శివప్రసాద్ రెడ్డి, పైజుల్లా, ఆకుల మాబాష తదితరులు పాల్గొన్నారు.

# చేయి చేయి కలుపుదాం... వరద బాధితులను ఆదుకుందాం

– విజయవాడ వరద బాధితుల కోసం విరాళాలు

– ఎమ్మెల్యే భిక్షాటన



వరద బాధితుల కోసం భిక్షాటన చేస్తున్న ఎమ్మెల్యే

**ఆదోని, మేజర్‌న్యూస్ :** చేయి చేయి కలుపుదాం... విజయవాడ వరద బాధితులను ఆదుకుందామని, నిస్సాయ స్థితిలో ఉన్న ప్రజలకు సహాయ పడదామని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారధి పేర్కొన్నారు. ఆదివారం స్థానిక భీమాస్ ఫంక్షన్ హాలులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, విజయవాడ ప్రాంతాన్ని వర్షాలతో ముంపుకు గురి చేసిన ప్రతి బాధితులను ఆదుకునేందుకు మనవంతుగా సహాయం చేద్దామన్నారు. కూడు, గుడ్డ, ఇల్లు ఉపాధిలతోపాటు సర్వం కోల్పోయి... ఇబ్బందులు పడుతున్న విజయవాడ ముంపు ప్రాంత ప్రజల కోసం ప్రజలందరూ చెందాల రూపంలో సహాయం చేసి వారికి అందిస్తామన్నారు. వరద బాధితులను ఆదుకునేందుకు తనవంతు బాధ్యతగా ఒక నెల జీతాన్ని విరాళంగా అందిస్తున్నానన్నారు. ఆయనతోపాటు విట్టా రమేష్ రూ.లక్ష, మల్లిక రూ.50వేలు విరాళాన్ని ప్రకటించారు. పట్టణప్రజలు కడ సహాయ దృక్పదంతో తోచినంత వరద బాధితులకు సహాయం చేయాలంటూ పట్టణప్రధాన రహదార్లలో వ్యాపారస్థులతో భిక్షాటన చేశారు. ఇలా వచ్చిన ప్రతి రూపాయిని ప్రభుత్వానికి అందించి నిరాశ్రయులుగా ఉన్న విజయవాడ ప్రాంత ప్రజలకు సహాయం చేస్తామన్నారు.

## విఘ్నాలు తొలగించు బొజ్జ గణపయ్య

**ఆలూరు, మొలగవల్లి గ్రామాల్లో వినాయక వేడుకలు**



ఆలూరులో వినాయకుడికి పూజలు చేస్తున్న వీరభద్ర గౌడ్

**ఆలూరు, మేజర్‌న్యూస్ :** ఆలూరు మండలంలో వినాయక వేడుకలు ఘనంగా జరిగాయి.ఉదయం అవి వారికి పండ్లు,ఫలహారాలతో నైవేద్యం అందించి అర్చకులచే పూజా కార్యక్రమాలు చేపట్టారు. ముందుగా ఏకదంతుడికి చెరుకు, మూసికకు గరక, పండ్లు పెట్టి పార్వతి తనయ మమ్మల్ని విఘ్నాల నుండి కాపాడాలని కోరుతూ కుంకుమార్చన, మహా మంగళ హారతులతో పూజలు చేశారు. మొలగవల్లి లో శ్రీ కృష్ణ దేవాలయం దగ్గర ఉన్న హంస పై గణేశుడు,నంది గణేశుడు, బ్యాంక్ దగ్గర మందిరం నందు ఇలా పదుల సంఖ్యలో గణేష్ మండపాలను ఏర్పాటు చేశారు.టీడీపీ ఇంచార్జ్ వీరభద్ర గౌడ్ ఆలూరు పట్టణములో పలు వినాయక మండపాలను సందర్శించి పూజలు చేశారు.వీరికి పూలమాల వేసి సత్కరించారు. సకల వేదాలను అవలీలగా పలికే ఆది దేవుడు గణేశుడు అని అన్నారు.కార్యక్రమంలో టీడీపీ యువ నాయకులు రాముయాదవ్, నెట్టేప్ప, నరసప్ప, హనుమప్ప, కొమ్ము రామాంజి, నారాయణ, అంజి, అంబన్న, నరసింహులు, లక్ష్మీకాంత్, సూరియాదవ్, కృష్ణ, బ్రహ్మయ్య, భాస్కర్‌లు పాల్గొన్నారు.

## ఏకాదంతా పార్వతి తనయ నమో నమః



చిప్పగిరి లో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే విరుపాక్షి

**చిప్పగిరి, హాలహర్వి మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన చిప్పగిరి లో ఏర్పాటు చేసిన గణేష్ మండపంలో ఎమ్మెల్యే విరుపాక్షి, యువ నాయుడు చంద్రశేఖర్ కుటుంబ సమేతంగా పాల్గొని పూజలు చేశారు.అలాగే హాలహర్వి లో శ్వేత గణపతి అందరిని ఆకట్టుకుంది. మండలంలో బాపురం,పచ్చారుపల్లె,గూళ్యం గ్రామాల్లో ఆయా మండపాల్లో వినాయక విగ్రహాలను భారీ గా ఏర్పాటు చేశారు.సర్వ విఘ్నాలు తొలగించే ముందుగా పూజలు అందుకునే ఏకదంతుడు వినాయకుడు అని ఆయన రూపం సకల సంతోషాలను అందిస్తుందని అన్నారు. దేశంలో ఏ దేవుడికి లేని విధంగా కుల,మతాలకు అతీతంగా గణేష్ వేడుకలు జరుకుంటారని ఎమ్మెల్యే విరుపాక్షి తెలిపారు. కార్యక్రమంలో గణపయ్య భక్తులు పాల్గొన్నారు.

## విఘ్నేశ్వరుడికే జరిమానాలా?

**కర్నూలు, మేజర్‌న్యూస్ ప్రతినిధి:** మనది లౌకిక దేశం. రాజ్యాంగం దృష్టిలో అన్ని మతాలు సమానమే అన్న భావన మన రాజ్యాంగంలోనే ఉంది.ఇ అలాంటి ఏ మతాల పండుగలకు లేని ఆంక్షలు ఒక హిందూ మతం పండుగలకే ఒదుకు ఈ ప్రభుత్వాలు వర్తింప చేస్తున్నాయని పూర్వ ఏబీవీపీ విద్యార్థి నాయకుడు నేషనలిస్ట్ గణేష్ అన్నారు. ఆదివారం ఆయన విలేఖరులతో మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం హిందువుల పండుగల పట్ల వివక్ష చూపుతుందన్నారు. స్వాతంత్ర ఉద్యమ నిర్మాణంలో కూడా గణేష్ ఉత్సవ ముఖ్య పాత్ర పోషించాయన్నారు. ఈ ప్రకటన మొఘుల పరిపాలనను తలపిస్తుందన్నారు. దేవాలయాల ప్రతిష్టను కాపాడుకోవడానికి హిందువులు ముందుకు రావాలన్నారు. హిందూ ఆలయాల నుంచి వసూలైన సొమ్మును దేవాదాయ శాఖ ద్వారా ఇతర మతాలకు మళ్లించడం జరుగుతుందని, ఈ ధోరణిని ప్రభుత్వాలు విరమించుకోవాలన్నారు.

## ప్రహ్లాదరెడ్డి సేవలు మరువలేనివి: శ్రీదేవమ్మ



నివాళులర్పిస్తున్న దృశ్యం

**తుగ్గలి, మేజర్‌న్యూస్:** తుగ్గలికి చెందిన స్వర్గీయ సింగిల్‌విండో ప్రెసిడెంట్, వైసీపీ సీనియర్ నాయకులు ప్రహ్లాదరెడ్డి ప్రజలకు, వైసీపీ పార్టీకి చేసిన సేవలు మరువలేనివని మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ అన్నారు. ప్రహ్లాదరెడ్డి నాలుగో వర్ధంతి సందర్భంగా ఆదివారం తుగ్గలిలో వైసీపీ నాయకులు, కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రహ్లాదరెడ్డి చిత్రపటానికి శ్రీదేవమ్మ పూలమాలలేసి నివాళులర్పించారు. ఆమె మాట్లాడుతూ ప్రహ్లాదరెడ్డి వైసీపీ ఎన్నో సేవలు చేశారని కొనియాడారు. అలాగే మండలంలో ప్రజలందరికీ పార్టీలకు అతీతంగా సేవ చేశారన్నారు. పత్తికొండలోని వృద్ధాశ్రమాల్లో అన్న దాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రమణారెడ్డి, విజయలక్ష్మి, సావిత్రమ్మ, వైసీపీ నాయకులు వెంకటేశ్వర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ఎద్దులదొడ్డి విజయభూపాల్‌రెడ్డి, శాంతమ్మ, మోహన్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

**బాల గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో**

## ఘనంగా వినాయకుడికి పూజలు

**కమిటీ అధ్యక్షుడు కె.విశ్వరూప ఆచారి**



**కల్లూర్, మేజర్‌న్యూస్ :** కల్లూరు అర్బన్ 31 వ వార్డు స్వామి నగర్ లోని ఆవరణంలో శనివారం బాల గణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వినాయకుడి విగ్రహం ప్రతిష్ఠించారు. ఈ సందర్భంగా బాల గణేష్ ఉత్సవ కమిటీ ఘనంగా పూజలు నిర్వహించారు. కమిటీ అధ్యక్షుడు కె.విశ్వరూప చారి మాట్లాడుతూ భక్తిశ్రద్దలతో పూజలు నిర్వహించాలని వారు సూచించారు. విగ్రహం తొమ్మిది రోజులు పాటు పూజలు జరుగుతున్నట్లు తెలిపారు. హోమం, కుంకుమార్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులుపేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మహేశ్వరయ్య ఆచారి, రాముడు, భాస్కరరావు, ప్రసాద్, భాష, శివ, మౌనేష్, కె. మౌనేష్, అభి, సుబ్బరాయుడు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## కొలువుదీరిన గణనాథులు

**ఆస్పరి, మేజర్ న్యూస్ :** వినాయక చవితి సందర్భంగా మండలంలో వినాయక విగ్రహాలు శనివారం వాడవాడలా వెలిశాయి. మండలంలో సుమారు 175 మండపాల్లో వినాయక విగ్రహాలను కొలువుదీర్చారు. ఈ సందర్భంగా వినాయకుడికి ప్రత్యేక పూజలు చేశారు. మూడురోజులపాటు కొలువు తీర్చి అనంతరం నిమజ్జనానికి తరలిస్తామని వినాయక మండపాల నిర్వాహకులు తెలిపారు.

## అల్లర్లకు పాల్పడితే చర్యలు : సిఐ

**ఆస్పరి, మేజర్‌న్యూస్ :** వినాయక చవితి సందర్భంగా గ్రామాల్లో అల్లర్లు సృష్టిస్తే చర్యలు తీసుకుంటామని సిఐ మస్తాన్ వలి హెచ్చరించారు. ఆదివారం మండప నిర్వాహకులు, ఆయా గ్రామాల పెద్దలతో సిఐ మాట్లాడుతూ, వినాయక ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని కోరారు. డిజే అతిధ్వనులు రికార్డులు పెట్టుకొవద్దని, పెట్టుకున్న ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా వేడుకలను జరుపుకోవాలన్నారు.

## వాడవాడలా కొలువైన గణనాథులు



కొలువైన గణనాథులు

**కోవెలకుంట్ల, మేజర్‌న్యూస్ :** వినాయక చవితి పండుగను పురస్కరించుకొని కోవెలకుంట్లలో వాడవాడలా వినాయక విగ్రహాలను నిర్వాహకులు ఏర్పాటు చేసి భక్తి శ్రద్దలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కోవెలకుంట్లలోని గాంధీనగర్, సంతపేట, సాయినగర్, నాట్ల కాంప్లెక్స్, సీతారామ్‌నగర్ తదితర చోట్ల 49 విగ్రహాలను ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. భక్తులు భక్తి శ్రద్దలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వినాయక విగ్రహాలను బుధవారం నిమజ్జనం చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## భక్తిశ్రద్ధలతో వినాయక చవితి పండుగ వేడుకలు



అమ్మవారి శాల వద్ద కొలువుదీరిన గణనాథుడు

**వెలుగోడు, మేజర్‌న్యూస్ :** మండలంలోని అన్ని గ్రామాల్లో పట్టణంలో ప్రజలు భక్తి శ్రద్దలతో వినాయక చవితి పండుగ వేడుకలను జరుపుకున్నారు. గణేశ్ ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో మండలంలో 76 వినాయక విగ్రహాలను ఏర్పాటు చేశారు. మండల వ్యాప్తంగా వినాయక చవితి పండుగను శనివారం భక్తి శ్రద్దలతో జరుపుకున్నారు. వినాయకునికి భక్తి శ్రద్దలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి కాలనీలో యువత వినాయక విగ్రహాలను ఏర్పాటు చేశారు. మహిళలు, చిన్నారులు విఘ్నేశ్వరునికి ఒలిగలు, చెరుకు, గరిక తదితర వాటిని సమర్పించారు.

# వాడవాడలో కొలువుదీరిన గణనాథులు

★ ప్రత్యేక పూజలు.. ఆట పాటలు.. అన్నదాన కార్యక్రమాలు

★ నేడు వినాయక విగ్రహాల నిమజ్జనం



దేవమ్మ అవ్వ దేవాలయంలో కొలువుదీరిన వినాయకుడు

**హొళగుంద, మేజర్‌న్యూస్ :** వినాయక చవితి సందర్భంగా మండలంలోని ప్రతి గ్రామాల్లో వాడవాడలో గణనాదులు కొలువుదీరాయి. వినాయక విగ్రహాలను ప్రతిష్టాపించడానికి నిర్వహకులు దేవాలయాల్లో, ఆరుబయట మంటపాలను ఏర్పాట్లు చేసి అందంగా ఆలంకరించారు.విద్యుత్ దీపాలు అలమర్చారు.డప్పులు మేళతాలతో బావుల వద్ద గంగి పూజలను చేసి కుంభాలతో వచ్చి వినాయక విగ్రహాలను ప్రతిష్టాపించారు. మొదటి పూజా అధిపతి అయిన వినాయకుడికి ప్రత్యేకంగా పూజలను చేసి విఘ్నాలను తొలగించి అంతా శుభం కలిగేలా దీవించు మహాదేవా అంటు భక్తిభావంతో వేడుకున్నారు.మండలంలోని 113 చోట్ల,మండల కేంద్రమైన హొళగుందలో 24 చోట్ల వినాయక విగ్రహాలను ప్రతిష్టాపించారు.స్థానికంలో శ్రీ దేవమ్మ అవ్వ దేవాలయంలో, తాయమ్మ అవ్వ దేవాలయంలో, కోటవీధిలో దక్షిణమూర్తి దేవాలయం, భోగేశ్వరస్వామి దేవాలయం, బడిగేరి వీధి, దిడ్డి కాలని, పేట బసవేశ్వరస్వామి దేవాలయం, బీసీ కాలనిలో, నీలకంఠేశ్వరస్వామి దేవాలయంలో, అయోధ్యనగర్, జంగాలి కాలని ఇతర కాలనిలో వివిధ ఆకృతి వినాయక విగ్రహాలను ప్రతిష్టాపించి ఘనంగా పూజలు చేశారు. భజనాలు, ఆటపాటలు, సాంస్కృతిక కార్యాక్రమాలు నిర్వహించారు. అన్నదాన కార్యక్రమాలను ఏర్పాటు చేశారు.మూడవ రోజు సోమవారం స్థానిక తుంగభద్ర దిగువ కాల్వలో వినాయక విగ్రహాలను నిమజ్జనం చేస్తారు. నిమజ్జన కార్యాక్రమాన్ని ప్రశాంతంగా నిర్వహించేందుకు ఏర్పాట్లను చేసేందుకు ఆదివారం ఎస్ఐ బాలనరసింహులు, గ్రామ కార్యాదర్శి రాజశేఖర్, సర్పంచ్ తనయుడు పంపాపతి, టీడీపీ మాజీ మండల కన్వీనర్ వీరనగౌడ దిగువ కాలువ వద్ద స్థలాన్ని పరిశీలించారు.



నిమజ్జన స్థలాన్ని పరిశీలిస్తున్న ఎస్ఐ, గ్రామ కార్యాదర్శి, ఇతరులు

# "అన్నెం"ను అభినందించిన ఎమ్మెల్సీ..

**తెలుగు పండిట్ ను సత్కరించిన ఎమ్మెల్సీ**




**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** వివిధ సంస్థలద్వారా తెలుగుభాష,విద్య, సామాజిక సేవా కార్యక్రమాల నిర్వహణలో క్రియాశీలక పాత్ర పోషిస్తున్న నంద్యాల పట్టణానికి చెందిన తెలుగు పండిట్ అన్నెం శ్రీనివాస రెడ్డిని పశ్చిమ రాయల సీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి సత్కరించారు. ప్రపంచ అక్షరాస్యత దినోత్సవం సందర్భంగా కడప పట్టణంలోని ఆర్జేయుపి భవన్‌లో ఆదివారం"రాష్ట్ర జాతీయ ఉపాధ్యాయ పరిషత్" ఆధ్వర్యంలో విద్యారంగ సదస్సు జరిగింది. ఈ సందర్భంగా రామగోపాల్ రెడ్డి మాట్లాడుతూ జాతి వ్యక్తిత్వ నిర్మాణంలో చదువెంతో కీలకమైందన్నారు. ఈ సందర్భంగా విద్య, తెలుగు భాషకు సంబంధించి వివిధ పత్రికల నుండి శ్రీనివాసరెడ్డి సేకరించిన వ్యాస సంకలనాలను రామగోపాల్ రెడ్డి పరిశీలించి అభినందించారు. ఈ కార్యక్రమంలో "ఆర్ జే యు పి" అధికార ప్రతినిధి వీరబ్రహ్మం రాష్ట్ర అధ్యక్షులు గునిశెట్టి శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి షరీఫ్ మహానంది మండల విద్యాధికారి రామసుబ్బయ్య ఎస్ ఎల్ టి ఏ నంద్యాలజిల్లా అధ్యక్షులు కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## సీఐని కలిసిన జామియా మసీదు కమిటీ సభ్యులు




**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** ఎమ్మిగనూరు పట్టణ సీఐ సుదర్శన్ రెడ్డిని స్థానిక జామియా మసీదు కమిటీ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో మసీదు అధ్యక్షులు ఖాసీం బేగ్, వైస్ చైర్మన్ నజీర్ అహమ్మద్, సభ్యులు రసూల్, మహబూబ్, వహిద్, గోరవైయ్య, అల్లావుద్దీన్ తదితరులు కలిశారు.

## శ్రీకృష్ణ మందిర నిర్మాణం కోసం స్థలం కేటాయించాలి

**బనగానపల్లెమేజర్,న్యూస్ః** శ్రీక్రిష్ణ మందిర నిర్మాణానికి ప్రభుత్వ స్థలం కేటాయించాలని బనగానపల్లె మండల యాదవ సంఘం సభ్యులు రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డిని స్థానిక టీడీపీ కార్యాలయంలో కలిసి వినతీపత్రం అందజేవారు. ఈ మేరకు అనుకూలంగా స్పందించిన మంత్రి బి.సి శ్రీకృష్ణ మందిర నిర్మాణానికి ప్రభుత్వ స్థలాన్ని కేటాయిస్తామని తెలిపారు. స్థలం కేటాయిచాలని బనగానపల్లె తహశీల్దార్‌కు ఆదేశాలు జారీ చేశారు.



వినతీపత్రం అందజేస్తున్న దృశ్యం

# విద్యుత్ షాక్‌తో యువకుడు మృతి



మృతుడు షేక్ మెహబూబ్

**ఆదోని టౌన్, మేజర్ న్యూస్:** నీటి మోటారు రిపేరి చేయడానికి వెల్లిన ఓ యువకుడు విద్యుత్ షాక్‌తో మృతి చెందిన సంఘటన ఆదివారం ఆదోని పట్టణంలో చోటు చేసుకుంది. పట్టణంలోని కార్వన్ పేటకు చెందిన షేక్ మెహబూబ్ (26) అనే యువకుడు స్థానిక భీమాస్ సర్కిల్లోని దీపక్ మెడికల్ షాపు కాంప్లెక్స్ లో ఓ నీటి మోటారును మరమ్మతు పనుల కోసం వెళ్లి ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తో షేక్ మెహబూబ్ అక్కడికక్కడే మరణించాడు. వెంటనే కుప్పకూలిన వ్యక్తిని గమనించిన స్థానికులు అతడిని కాపాడే ప్రయత్నం చేశారు. అయితే అప్పటికే మృతి చెందినట్లు గుర్తించి పోలీసులకు, విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం అందించారు. దీంతో అధికారులు ఘటనా స్థలానికి చేరుకొని ప్రమాదానికి గల కారణాలను ఆరా తీశారు. అనంతరం మృతదేహాన్ని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు.

## గణేష్ మండపాలను పరిశీలించిన ఎస్ఐ.సురేష్ బాబు

**పాములపాడు, మేజర్ న్యూస్ :** పాములపాడు మండల పరిధిలోని వినా యక మండపాలను ఎస్సై సురేష్ బాబు ఆదివారం పరిశీలించి కమిటీ సభ్యులతో మాట్లాడుతూ ఏ విధమై న అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలను సూచించా రు. మండపాల వద్ద డబ్బులు గానీ బంగారు ఆభరణాలు గాని పెట్ట వద్దని సూచించారు. కమిటీ సభ్యులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కూలిన మట్టిమిద్దె

**దొర్నిపాడుమేజర్,న్యూస్ః** మండల కేంద్రమైన దొర్నిపాడు గ్రామంలోని మసీదు ఎదురుగా ఉన్న ఇదియాతుల్లాకు చెందిన మట్టిమిద్దె శనివారం కూలిపోవడం జరిగింది. ఇదియాతుల్లా దంపతులు రాత్రి నిద్రిస్తుండగా గాలి వర్షంతో పూర్తిగా తడిసి మట్టిమిద్దె కూలి పెను ప్రమాదం తప్పింది. ఇంటిలో నిద్రిస్తున్న సమయంలో మంచం ప్రక్కన మట్టి, రాళ్లు పక్కన పడటంతో పెద్ద శబ్దం రాగా వారు భయభ్రాంతులకు గురై ఇంటిలో నుండి బయటికి రావడం జరిగింది. ఇందిలోని టీ.వి, కొంత సామాగ్రి దెబ్బతిన్నాయి. కూలిన మట్టిమిద్దెను గ్రామ టీడిపి నాయకులు సిద్ధి సత్యనారాయణ పరిశీలించి అధికారుల ద్వార నివేదికలు ప్రభుత్వానికి పంపి తగిన సహాయం ఇచ్చేందుకు కృషి చేస్తామని బాధితులకు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇదియాతుల్లా కుటుంబం, టీడీపీ నాయకులు సిద్ధి సత్యనారాయణ పాల్గొన్నారు.

# ప్రజా పరిష్కార వేదికలో ఇచ్చిన అర్జీలు పరిష్కారం ఎప్పుడో ..?

**పాములపాడు మేజర్ న్యూస్ :**
జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రజా పరిష్కార వేదికలో ఇచ్చిన దరఖాస్తులను పరిష్కరించేది ఎప్పుడో అని రైతు సంఘం నాయకులు సామ్మన్న ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ.. ఆదివారం పత్రిక ప్రకటన విడుదల చేశారు జిల్లా కలెక్టర్ కు వచ్చిన దరఖాస్తులను సంబంధిత తహాసిల్దార్ కార్యాలయంకు అలానే పంపించకుండా కేవలం ఆర్ ఓ ఆర్ అంటూ సంబంధిత తహసిల్దార్ కార్యాలయానికి పంపిస్తున్నారని,దీనివల్ల దరఖాస్తు చేసుకున్న అర్జీదారుడు సమస్య పరిష్కారం కాక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. గత ప్రభుత్వంలో ఇచ్చిన అర్జీలను అలానే స్కాన్ చేసి తహసిల్దార్ కార్యాలయానికి పంపించేవారు కానీ ఇప్పుడు అలా చేయకుండా ఆర్ ఓ ఆర్ అంటూ పంపిస్తూ రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు అని అన్నారు. ప్రజా పరిష్కారక వేదిక వల్ల ప్రజలకు ఎలాంటి ప్రయోజనం కనిపించడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు . జిల్లా కలెక్టర్ స్పందించి ప్రజా పరిష్కార వేదికలో ఇచ్చిన ఫిర్యాదులను సంబంధిత అధికారులకు పంపించి అర్జీదారులను విచారించి తగు చర్యలు తీసుకునే విధంగా ఆదేశాలు ఇవ్వాల్సిందిగా ప్రజల తరపున కోరుతున్నామన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి..

**ఐదు మందికి తీవ్ర గాయాలు..**



ప్రమాదంలో మృతి చెందిన మృతదేహాలు.

**ఆదోని మేజర్ న్యూస్ :** ఒకే కుటుంబంలో ముగ్గురు వ్యక్తులు ప్రయాణంలో ప్రమాదవశక్తు మృతి చెందిన ఘటన ఆదోనిలో చోటుచేసుకుంది. వివరాల్లోకెళ్తే ఇలా ఉన్నాయి. ఆదివారం బళ్లారి నుండి బొలేరో వాహనంలో తిరిగి ప్రయాణం అవుతున్న వాహనం ఆలూరు మండలం గులేబడు గ్రామం వద్ద ప్రమాదానికి గురైంది. వస్తున్న వాహనం టైరు పగిలిపోవడంతో ఎదురుగా వస్తున్న లారీని ఢీకొనడం జరిగింది. దీంతో అక్కడికక్కడే ఆదోని పట్టణం పరిశ్రమల కాలనీకి చెందిన గౌస్ బాషా 45, భార్య నర్సరీన్ 40, తల్లి సబిర 58, అక్కడికక్కడే మృతి చెందగా, వాహనంలో ఉన్న అబ్దుల్ కజిర్, మొహమ్మద్ రాజా, సమీరా భాను, ఫిరిదోస్త్, సీమ అనే వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. మృతదేహాలను ఆదోని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకురావడంతో కాలిని ప్రజలు, బంధువులు ఆసుపత్రికి చేరుకోవడంతో అక్కడ విషాద ఛాయలు నెలకొన్నాయి. సంబంధిత పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## గణేష్ విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించిన టీడీపీ నాయకులు

**దొర్నిపాడుమేజర్,న్యూస్ః** వినాయక చవితి పండుగను ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని నంద్యాల పార్లమెంట్ టీడిపి రైతు సంఘం అధ్యక్షులు సిద్ధి సత్యనారాయణ ప్రజలను కోరారు. ఈ సందర్భంగా మండల కేంద్రమైన దొర్నిపాడు గ్రామంలో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహానికి కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణేష్ మండపాలతో కళకళాడాల్సిన సమయంలో విజయవాడలో కురిసిన భారీ వర్షాలు, వరదలు అక్కడ ప్రజలను తీవ్ర కష్టాలపాలు చేశాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంతటితో వరదల తగ్గి మామూలు స్థితికి వచ్చేలా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు గణేషునికి ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరూ విజయవాడ వరద బాధితుల కోసం తమ వంతు విరాళాలు అందించి వరద బాధితులను ఆదుకోవాలని ఆయన మండల ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో టీడిపి నాయకులు సిద్ధి సత్యనారాయణ, కుటుంబ సభ్యులు, అర్చకులు పాల్గొన్నారు.



ప్రత్యేక పూజలు నిర్వహించిన టీడిపి నాయకులు సిద్ధి సత్యనారాయణ

# మండపాల్లో ఆసీనులైన ఘననాథులు

**– భక్తుల నుంచి ప్రత్యేక పూజలందుకున్న వినాయకుడు**
**– పట్టణంలో 40 వినాయక విగ్రహాలు**

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని పట్టణంతో పాటు మండలంలోని గ్రామాల్లో భక్తులు మండపాలను ఏర్పాటు చేసి ఘననాథులను ఆసీనులను చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం వినాయక చవితి సందర్భంగా ముందు రోజు ఆత్మకూరు పట్టణం నుంచి వినాయక విగ్రహాలను విక్రయించి ఊరేగింపుగా మండపాల వద్దకు తీసుకెళ్ళి ఆసీనులను చేశారు. మండపాల వద్దకు మహిళలు, చిన్నారులు, కుటుంబంతో చేరుకొని ఉండ్రాల స్వామికి నైవేద్యం సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. సకల విఘ్నాలను తొలగించు స్వామి అంటూ స్వామి వారికి అత్యంత భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసిన 40 వినాయక విగ్రహాలకు మూడు రోజుల ప్రత్యేక పూజలందించి ఎర్రగూడురు సమీపంలోని ఎస్సార్‌ఎంసి కాల్వలో వినాయకులను నిమజ్జనం చేయడం జరుగుతుంది.



## కొలిమిగుండ్లలో కొలువుదీరిన గణేషుడు



పూజలందుకుంటున్న గణనాథుడు

**కొలిమిగుండ్లమేజర్,న్యూస్ః** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని మండల కేంద్రమైన కొలిమిగుండ్లలో కోటవీధి, శాంతి నగర్ కాలనీ, బలిజ వీధిలో వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసి పూజలను ఘనంగా నిర్వహించారు. స్వామి వారికి ఇష్టమైన ఉండ్రాళ్లు, గరిక, చెరుకు గడలు, ఎలక్కాయలు, సీతాఫలం,చీని , ఆపిల్, మొక్కజొన్న కంకులు తదితర వాటిని నైవేద్యంగా సమర్పించారు. వేద పండితుల ద్వార ఉత్సవ కమిటీ నిర్వాహకులు గణనాథులకు పూజలు నిర్వహించారుభక్తులకు వేద పండితులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు ప్రజలను ఎంతో ఆకర్షించాయి. వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## ఆది దంపతులకు శాస్త్రోక్తంగా పల్లకీ ఉత్సవం



పల్లకి ఉత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

**శ్రీశైలం,మేజర్ న్యూస్:** శ్రీశైల దేవస్థానంలో శ్రీస్వామి, అమ్మవార్లకు పల్లకీ ఉత్సవాన్ని ఆదివారం సాయంత్రం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ పల్లకీ ఉత్సవం ప్రతి ఆదివారం, పౌర్ణమి, మూలా నక్షత్రం రోజులలో సర్కారి సేవగా జరిపించబడుతోంది. ఈ క్రమంలో భాగంగా ముందుగా లోక కల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చక స్వాములు సేవా సంకల్పాన్ని పఠిస్తారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహా గణపతి పూజ జరిపించి అనంతరం శ్రీ స్వామి,అమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకీలో వేంచేబు చేయించి శాస్త్రోక్తంగా షోడశోపచారపూజలు జరిపించారు. అధికారులు, అర్చకస్వాములు పాల్గొన్నారు.

# ఘనంగా వినాయక చవితి వేడుకలు



మండపాలను దర్శించుకున్న మండల టిడిపి కన్వీనర్ కాతా

**మిడుతూరు, మేజర్ న్యూస్ :** మిడుతూరు మండల కేంద్రంలో పలు గ్రామాలలో వినాయక చవితి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. మండపాలను ప్రత్యేకంగా అలంకరించి మండపాలలో ఉత్సవ కమిటీ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు పలు మండపాలలో స్థానికులు మరియు ప్రజలు తోపాటు ప్రజాప్రతినిధు లు కూడా హాజరై గణనాథునికి పూజలు నిర్వహించారు ఈ వినాయక చవితి భద్రపదమాసంలో చవితి నుండి భాద్రపద శుద్ధ ద్వాదశి వరకు ఈ యొక్క పండుగ జరుపుకుంటారు ఈ పండుగ శుద్ధచవితి రోజు చంద్రుని చూస్తే నీలా పనిందలు కలుగు శాపం బయటపడడం కోసం సమంతక ఉపాఖ్యానం వినాలని పురాణాలలో చెప్పారని పురోహితులు అన్నారు. తెల్లవారుజాము నుంచి మండపాలలో ఆలయ పురోహితుడు సుబ్రమణ్యేశ్వర శర్మ బొజ్జ గణపయ్యకు పంచమృత అభిషేకం విశేష పూజలు అర్చనలు నిర్వహించారు. మండల టిడిపి కన్వీనర్ కాతా రమేష్ రెడ్డి మిడుతూరులోని రామాలయం, చౌడేశ్వరి దేవాలయం వద్ద మండపాలలో ప్రత్యేక పూజలునిర్వహించారు. చౌటుకూరులో గణనాయకుని వద్ద అన్నదానకార్యక్రమంనిర్వహించారు. ఆ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని భక్తులతో పాటు తీర్థ ప్రసాదాలు తీసుకున్నారు. పీరు సాహెబ్ పేటలో వడ్డెర సంఘం ఆధ్వర్యంలో మట్టి వినాయకుని ఏర్పాటు చేసి కాలుష్య రహిత వినాయకునిగా ఆ గ్రామ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు మండపాలలో వివిధ ప్రత్యేక ఆకృతులలోఉన్న గణనాధులవిగ్రహాలు భక్తులనువిశేషంగా ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ విగ్రహాలను దర్శించుకుని ప్రజాప్రతినిధులు ప్రత్యేక పూజలు నిర్వహించారు పీరు సాహెబ్ పేటలో టీటీడీ ప్రచారకులు బింగి రామ్మోహన్ ఆధ్వర్యంలో మట్టి వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారుఈ పూజా కార్యక్రమంలో టిడిపి నాయకులు రామేశ్వర్ రెడ్డి వెంకటేశ్వర రెడ్డి వడ్డే జయరాముడు భద్రారెడ్డి కుంచే పుల్లారెడ్డి జె.ఆంజనేయులు దండగుల శ్రీరామ్ తదితర భక్తులు పాల్గొన్నారు.

## గోనెగండ్లలో ఘనంగా వినాయక చవితి వేడుకలు



గణనాధుడికి పూజలు చేస్తున్న వీరశైవమఠం పీఠాధిపతి శివయ్యస్వామి

**గోనెగండ్ల,మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన గోనెగండ్ల తో పాటు మండల పరిధిలోని పలు గ్రామాల్లో శనివారం వినాయక చవితి వేడుకలను భక్తులు భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని గ్రామ పురవీధుల్లో వినాయక విగ్రహాలను భక్తులు ఎర్పాటు చేశారు. వినాయక భక్తబృంధం ప్రత్యేకంగా మండపాలను ఎర్పాటు చేసి విద్యుత్ దీ పాలతో సుందరంగా అలంకరించారు. స్వామి వారికి కుడుములు, ఉండ్రాళ్ళ నైవేద్యంగా పెట్టారు. అర్చన, మహామంగళహారతి, శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. మండల కేంద్రమైన గోనెగండ్లలో ఏర్పాటు చేసిన పలు వివాయక విగ్రహాలకు వీరశైవ మఠం పీఠాదిపతి శివయ్యస్వామి పూజలు చేశారు. అలాగే మండల కేంద్రమైన గోనెగండ్లలో రజకవీది, కిందిగేరి, బీసీ కాలనీ, లక్ష్మీపేట, సంతమార్కెట్, మెయిన్ బజార్, వినాయకదేవాలయం, వీవర్స్ కాలనీ, ఎస్సీ కాలనీ, కురువ వీధిలతో పాటు పలు వీధుల్లో వినాయక విగ్రహాలను ప్రతిష్టించారు. రాత్రి మండపాల్లో భజన కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం నుంచి రాత్రి వరకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు. ఆదివారం కూడా వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పిండివంటకాలలో కూడిన నైవేద్యాన్ని స్వామివారికి సమర్పించారు. ఈ వినాయక వేడుకల్లో గ్రామ పెద్దలు. యవకులు యువకులు పాల్గొన్నారు.

# చంద్రబాబు అరెస్ట్‌కు ఏడాది



చంద్రబాబును తరలిస్తున్న దృశ్యం(ఫైల్‌ఫోటో)

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :** సాక్ష్యాత్తు రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నంద్యాలలో అరెస్ట్ కావడం జాతీయ స్థాయిలో నంద్యాల చరిత్రలో నిలిచిపోయింది. సరిగ్గా గత ఏడాది చంద్రబాబు నాయుడును సిఐడి పోలీసులు స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో ఇదే రోజు నంద్యాలలో అరెస్ట్ చేశారు. టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు స్కిల్ డెవలప్‌మెంట్‌లో అవినీతి జరిగిందని గత వైసీపీ ప్రభుత్వం విచారణకు ఆదేశించిన విషయం పాఠకులకు విధితమే. గత వైసీపీ ప్రభుత్వం చంద్రబాబు నాయుడును నిందితునిగా చేర్చి కేసు నమోదు చేసింది. సార్వత్రిక ఎన్నికల ముందు బాబు ష్యూరిటి, భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా చంద్రబాబు నాయుడు నంద్యాలలో పర్యటించారు. కార్యక్రమం ముగిసిన తర్వాత ఆర్‌కె పంక్షన్ హాల్‌లో బస చేశారు. ఆ రోజు అర్ధరాత్రి నుంచి మరుసటి రోజు వరకు నంద్యాలలో హైడ్రామా నడచింది. అర్ధరాత్రి సమయంలో సిఆర్‌పిసి నోటిసులు అందించిన సిఐడి పోలీసులు మరుసటిరోజు చంద్రబాబు నాయుడును అరెస్ట్ చేసి విజయవాడకు తరలించారు. గత ప్రభుత్వం చంద్రబాబు నాయుడును అరెస్ట్ కేసి కోర్టులో హాజరు పరచింది. 53 రోజులపాటు ఆయన ను జైలులో ఉంచారు. 73 ఏళ్ళ వయసులో చంద్రబాబు నాయుడును ఒక కేసులో నంద్యాల జిల్లా కేంద్రంలో అరెస్ట్ చేయడం దేశ వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. టీడీపీ శ్రేణులు చంద్రబాబు నాయుడు జైలులో ఉన్నన్ని రోజులు నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. దేశ విదేశాల్లో చంద్రబాబు నాయుడు అరెస్ట్‌ను ఖండిస్తూ నిరసన గళం వినిపించారు. ఎన్నికలకు 8 నెలల ముందు అరెస్ట్ కావడంతో టీడీపీకి కలసి వచ్చింది. సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఘన విజయానికి చంద్రబాబు అక్రమ అరెస్ట్ ఒక కారణంగా రాజకీయ విశ్లేషకులు తమ అభిప్రాయాలను వెల్లడించిన విషయం పాఠకులకు విధితమే. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌తోపాటు సమైక్య ఆంధ్రప్రదేశ్‌కు 14 ఏళ్ళపాటు చంద్రబాబు ముఖ్యమంత్రిగా పని చేశారు. ఎంతో రాజకీయ అనుభవం కలిగిన చంద్రబాబును నంద్యాలలో స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో సిఐడి పోలీసులు అరెస్ట్ చేయడం తెలుగుదేశం పార్టీకి కలసి వచ్చింది. సబ్ జైలు నుంచి బెయి ల్‌పై విడుదలైన తర్వాత చంద్రబాబు ప్రజలకు మరింత దగ్గర అయ్యా రు. అక్రమ అరెస్ట్ అంశాన్ని ప్రజల్లోకి తీసుకొని వెళ్ళడంలో టీడీపీ శ్రేణులు విజయం సాధించాయనే చెప్పాలి. అప్పట్లో చంద్రబాబు నా యుడును అరెస్ట్ చేసిన పోలీసు అధికారులను తెలుగుదేశం ప్రభుత్వం ప్రక్కన పెట్టింది. సిఐడి డిఐజి కొల్లి రఘురామిరెడ్డి ఆధ్వర్యంలో అప్పటి నంద్యాల జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి పర్యవేక్షణలో చంద్రబాబు నాయుడు ను అరెస్ట్ చేశారు. ఐపిఎస్ అధికారులైన రఘు రామిరెడ్డి , రఘువీర్ రెడ్డిలకు తెలుగుదేశం ప్రభుత్వం పోస్టింగ్ ఇవ్వలే దు. అప్పట్లో అరెస్ట్ లో భాగస్వామ్యులైన డిఎస్పీలు, సిఐలను తెలుగు దేశం ప్రభుత్వం ప్రక్కన పెట్టినట్లు తెలుస్తోంది. రాష్ట్ర, జిల్లాల వ్యాప్తంగా టీడీపీ శ్రేణులు రోడ్ల పైకి వచ్చి తమ నిరసన గళాన్ని వినిపించారు. చంద్రబాబునాయు డును అరెస్ట్ చేసిన నంద్యాల జిల్లాలోని ఏడు అసెంబ్లీ స్థానాలను తెలుగుదేశం పార్టీ కైవసం చేసుకుంది. చంద్రబాబు అరెస్ట్ తర్వాతనే జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ కమలనాథులతో కలసి కూటమి వైపు అడుగులు పడ్డాయి. సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ 11 స్థానాలకే పరిమ తమైంది. ఎన్నికల ముందు చంద్రబాబు నాయుడును అరెస్ట్ చేయడం చారిత్రాత్మక తప్పిదమని వైసీపీ శ్రేణులు ఎన్నికల తర్వాత ఒక అభిప్రాయానికి వచ్చినట్లుగా రాజకీయ విశ్లేషకులు భావి స్తున్నారు. మొత్తం మీద చంద్రబాబు నాయుడు అరెస్ట్‌తో జాతీయ స్థాయిలో ప్రధానమంత్రిని అందించిన నియోజకవర్గమైన నంద్యాల మరోసారి జాతీయ స్థాయిలో చర్చల్లో నిలిచింది.



నోటిసుపై సంతకం చేస్తున్న చంద్రబాబు (ఫైల్‌ఫోటో)

# కొలువుదీరిన గణనాథులు



గణనాధుని ఏర్పాటుచేసిన వ్యాపారవేత్త ముల్లా షబ్బీర్ అహ్మద్ ( చక్రం ప్రొప్రైటర్ )

**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** వినాయక చవితి పురస్కరించుకొని చాగలమరి మండలంలో గణనాథుడి విగ్రహాలను వాడవాడలో గ్రామాల్లోని వీధి వీధిలో కొలువు దీరారు. వినాయక చవితి సందర్భంగా ప్రత్యేక పూజలు ఏర్పాటు చేసి వినాయక విగ్రహాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆదివారం చాగలమర్రిలోని పాత ఎస్సీ కాలనీలో, ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ ప్రాంగణంలో ప్రముఖ వ్యాపారవేత్త, ముల్లా షబ్బీర్ అహ్మద్ విగ్రహాల ఏర్పాటుకు ఔదార్యం కనపరిచారు. విగ్రహాల వద్ద భోజన వసతిని కూడా కల్పించడం విశేషం. కుల మతాలకతీతంగా ఈ విగ్రహాలను ఏర్పాటు చేయడం పలువురు ముల్లా షబ్బీర్ అహ్మదును అభినందిస్తున్నారు. మండలంలోని గ్రామ గ్రామాన వీధివీధిన గణనాథుని విగ్రహాలు కొలువుదీరాయి. గణనాథునికి ప్రత్యేక పూజలు పూజలు చేసి నిబంధన ప్రకారం నిమజ్జనం చేయాలని పోలీస్ అధికారులు ఆదేశించారు. చిన్న వంగలి, గొడిగినూరు, తోడేడ్లపల్లి గ్రామాలలో పోలీసు నిఘాను ఉంచారు. పండగను ప్రశాంతంగా జరుపుకోవాలని పోలీసు అధికారులు గణేష్ నిమజ్జన కమిటీకి ఆదేశాలిచ్చారు.

## మట్టి మిద్దె కూలి మహిళకు తీవ్ర రక్త గాయాలు

**ఆర్థిక సహాయం అందించిన ఎస్సై జి. అశోక్**




**వెల్దుర్తి రూరల్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని రామల్లకోట గ్రామంలో గత పది రోజులుగా కురుస్తున్న వర్షాలకు శుక్రవారం మట్టి మిద్దె కూలి జైనాజ్ బీ అనే మహిళపైమట్టిగోడ మీద పడడంతో రెండు కాళ్ళు,రెండు చేతులు విరిగినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. క్షతగాత్రురాలను మెరుగైన వైద్యం కోసం కర్నూల్ ప్రభుత్వ హాస్పిటల్‌కు తరలించారు. సమాచారం అందుకున్న వెల్దుర్తి ఎస్ఐ జి. అశోక్ గాయపడిన మహిళ వైద్యఖర్చుల నిమిత్తం స్థానిక పోలీస్ స్టేషన్లో కుటుంబ సభ్యులకు ఐదువేల రూపాయలను ఆర్థిక సహాయం అందజేసి తన మానవత్వాన్ని చాటుకున్నారు.

## నిరుద్యోగుల కోసం జాబ్ మేళ ..ఎంఈవో

**గోనెగండ్ల,మేజర్ న్యూస్:** ఏపీ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో 10వ తేదిన కోడుమూరు పట్టణంలోని జూనియర్ కళాశాల యందు జాబ్ మేళ నిర్వహిస్తున్నట్లు గోనెగండ్ల ఎంఈవో రామాంజినేయలు తెలిపారు. ఆసక్తి గల యువతి, యువకలు, నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈజాబ్ మేళ ఉదయం 9 గంటలకు ప్రారంభం అవుతుందని తెలిపారు. ఈ జాబ్ మేళ కార్యక్రమంలో జీప్లో, ఎల్డీనీ, ఫైనాన్స్, ఎర్ఫోర్బ్స్, స్విగ్గి, కంపెనీల వారు పాల్గొంటున్నారన్నారు. మేళలో పాల్గొనే నిరుద్యోగులు పదవతరగతి. ఇంటర్, డిగ్రీ, పీజీ చదివి 18 నుంచి 30 ఏళ్ల లోపు వయస్సు కలిగి ఉండాలన్నారు. ఎంపిక వారికి నెలకు రూ.15వేల నుంచి రూ.35వేల వరకు జీతం ఉంటుందన్నారు. ఇంటర్వ్యూలో పాల్గొనే వారు తప్పని సరిగా విద్యార్థతం మార్కుల జీరాక్స్ కాపీలు, ఆధార్కార్డు, రెస్యూమ్, రెండు పాస్పోటోలు తప్పని సరిగా తీసుకువెళ్లాలన్నారు.

## విజయవాడ వరద బాధితులకు రూ.10వేలు ఆర్థిక సహాయం



**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** విజయవాడ వరద బాధితులకు బేడ బుడగజంగాల రాష్ట్ర అధికార ప్రతినిధి,బండి ఆత్మకూరు మండలయూనిట్ఇంచార్జి,సీనియర్ టిడిపి నాయకుడు తాటికొండ బుగ్గరాముడు శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో తన వంతుగా పదివేల రూపాయలు ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈసందర్భంగాఎమ్మెల్యేబుడ్డారాజశేఖర్‌రెడ్డిబుగ్గరాముడును అభినందించారు.

## మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డిని సన్మానించిన జిల్లా గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు..



**బనగానపల్లె,మేజర్ న్యూస్:** నంద్యాల జిల్లా బనగానపల్లె పట్టణంలో జిల్లా గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు మోహన్ రెడ్డి మరియు మండల మరియు పట్టణ కమిటీ సభ్యులు రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డిని ఆదివారం ఘనంగా సన్మానించారు. తదనంతరం బనగానపల్లె పట్టణంలోని పలు బొజ్జ గణపతయ్య మండపాలకు వెళ్లి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు. అలాగే జిల్లా గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు మోహన్ రెడ్డి మండల మరియు పట్టణ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులకు బొజ్జ గణపతయ్య నిమజ్జనకు సంబంధించిన సూచనలను సలహాలను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల మరియు పట్టణ గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు మల్లారెడ్డి, గణేష్ ఉత్సవ కమిటీ గౌరవ సలహాదారులు టంగుటూరి శ్రీనయ్య, కార్యాధ్యక్షులు నాగరాజు, సుబ్రమణ్యం, నాగేష్, గోపాల్ రెడ్డి, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య

సోమవారం | 09 సెప్టెంబర్ 2024

# నష్టపోయిన రైతులను ఆదుకుంటాం : మంత్రి బిసి

**కోవెలకుంట్ల, మేజర్‌న్యూస్ :** ఇటీవల కురిసిన వర్షాలతో వంకలు, వాంగులు పొంగి పొర్లి ప్రవహించడంతో నష్టపోయిన రైతులను ఆదుకుంటామని రోడ్లు, భవనాలశాఖ మంత్రి బిసి జనార్ధన్‌రెడ్డి రైతులకు భరోసా కల్పించారు. శనివారం సంజామల మండలంలోని పాలేరు వాగు పరివాహక ప్రాంతంలో నీట మునిగిన పంట పొలాలను మంత్రి బిసి జనార్ధన్‌రెడ్డి పరిశీలించారు. అధిక వర్షాలతో వాగు పంట పొలాలను ముంచేత్తడంతో రైతులు తీవ్రంగా నష్టపోయిన విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్ళడంతో మంత్రి పరిశీలించారు. నష్టపోయిన రైతులను గుర్తించి వారికి పరిహారం అందేలా వ్యవసాయ అధికారులు నివేదిక సిద్ధం చేయాలని ఆదేశించారు. నష్టపోయిన రైతులు అధైర్యపడకూడదని, ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నష్టపరిహారం అందేలా చూస్తామన్నారు. సంజామలలో అధిక వర్షాల వల్ల డ్రైనేజ్ నీరు పంట పొలాలను ముంచెత్తి తీవ్ర నష్టం వాటిల్లుతుందని పలువురు రైతులు మంత్రి దృష్టికి తీసుకొని వచ్చారు. వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని స్థానిక అధికారులకు మంత్రి సూచించారు. తమ ప్రభుత్వంలో నష్టపోయిన ప్రతి రైతును ఆదుకుంటామని రైతులకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల డిఏఓ మురళికృష్ణ , ఇన్‌చార్జి ఎంపీడీవో విజయకుమార్‌రెడ్డి, ఇన్‌చార్జి తహశీల్దార్ అనిల్‌కుమార్, వ్యవసాయ శాఖ ఏడిఏ సుధాకర్, ఏఓ సుధాకర్‌రెడ్డి, టీడీపీ నాయకులు బత్తుల ప్రభాకర్‌రెడ్డి, పెండేకంటి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



నీట మునిగిన పంటలను పరిశీలిస్తున్న మంత్రి బిసి జనార్ధన్‌రెడ్డి

# కులమతాలకతీతంగా వినాయక చవితి ఉత్సవాలు

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** కర్నూలు నగరంలోని వివిధ ప్రాంతలల్లో కొలువుతీరిన వినాయక విగ్రహాలను రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ దర్శించుకున్నారు. ముందుగా రాంబొట్ల దేవాలయం వద్ద కొలువుదీరిన వినాయకుడి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పాతబస్టాండులోని కురువ వీధిలోని వినాయక పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ వరదల నుంచి ప్రజలను రక్షించాలని వినాయకుడిని వేడుకున్నట్లు తెలిపారు. కుల, మత బేదాలు లేకుండా ప్రజలందరూ కలిసి వినాయక చవితి పండుగను జరుపుకోవడం కర్నూలు ప్రత్యేకత అన్నారు. హైదరాబాద్ తర్వాత కర్నూలులోనే వినాయక ఉత్సవాలు వైభవంగా జరుగుతాయని చెప్పారు.



పూజలు నిర్వహిస్తున్న మంత్రి టీజీ భరత్

# నిమజ్జన ఘాట్‌ను జిల్లా ఎస్పీ పరిశీలన



పరిశీలిస్తున్న జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** కర్నూలు వినాయక నిమజ్జన ఘాట్‌ను ఆదివారం జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్ పరిశీలించారు. కేసీ కెనాల్, వినాయక ఘాట్ పరిసర ప్రాంతాలను తనిఖీ చేశారు. ఊరేగింపు ప్రాంతాలను పరిశీలించి పలు సలహాలు, సూచనలు చేశారు. ప్రజలకు ఇబ్బందులు తలెత్తుకండా ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూడాలన్నారు. గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ఎస్పీ వెంట కర్నూలు డీఎస్పీ బాబుప్రసాద్, సీఐలు ప్రసాద్, రామయ్యానాయుడు, మురళీధర్‌రెడ్డి, కేశవరెడ్డి, నాగరాజరావు, ట్రాఫిక్ సీఐ మన్సురుద్దీన్, గణేష్ ఉత్సవ సమితి కమిటీ సభ్యులు ఉన్నారు.

# విద్యార్థిని, విద్యార్థులకు ఆటల పోటీలు

**కర్నూలు రూరల్, మేజర్‌న్యూస్:** కర్నూలు శ్రీగణేష్ మహోత్సవ కేంద్ర సమితి ఆధ్వర్యంలో కర్నూలు శివారులోని క్రిడోది స్కూల్ సారథ్యంలో నగరంలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించారు. వ్యాసరచన, సామాజిక ధృక్పథం అంశాలపై ఈ పోటీలు జరిగాయి. ఈ సందర్భంగా కేంద్ర మహోత్సవ సమితి సభ్యులు, స్కూల్ యాజమాన్యం మాట్లాడుతూ వినాయక చవితిని పురస్కరించుకొని ప్రతిరోజు ఏ దో ఒక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మహోత్సవ సమితి సభ్యులు కొట్టెచెన్నయ్య, మోక్షేశ్వర్, రాంప్రసాద్, స్కూల్ యాజమాన్యం పాల్గొన్నారు.

# చలానాలు చెల్లించవద్దు

- గణేష్ కేంద్ర మహోత్సవ సమితి నిర్ణయం
- హోంమంత్రిని అధికారులు తప్పుదోవ పట్టిస్తున్నారు
- ప్రజల భక్తికి రేటు కట్టడం బాధాకరం

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం వినాయకుడి అడుగుకు రేటు కట్టి చలానాలు కట్టాలని చెప్పడం దారుణమని గణేష్ కేంద్ర మహోత్సవ సమితి జిల్లా అధ్యక్షుడు బి.వేణుగోపాల్ అన్నారు. ఆదివారం నగరంలోని వినాయక ఘాట్‌లోని గణేష్ మహోత్సవ కేంద్ర సమితి కార్యాలయంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బి.వేణుగోపాల్ మాట్లాడుతూ ప్రజల భక్తికి ప్రభుత్వం రేటు కట్టడం బాధకరమన్నారు. వినాయకుడి విగ్రహానికి అడుగును బట్టి ప్రభుత్వం రేటు నిర్ణయించిందన్నారు. ఉత్సవ కమిటీ నిర్వహకులు తప్పక చలానలు చెల్లించాలని చెప్పడం సబబు కాదన్నారు. ఆదోనిలో 800మంది మండప నిర్వహకులపై బైండోవర్ కేసులు నమోదు చేయడం అనుమాషమని, జిల్లా ఎస్పీ దీనిపై స్పందించాలన్నారు. హిందువుల పండుగలు వస్తేనే అధికారులు, పోలీసులకు నిబంధనలు గుర్తుకు వస్తాయా అని ప్రశ్నించారు. అధికారులు హోంమంత్రిని తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. నగర కార్యదర్శి జంపాల జనార్ధన్ మాట్లాడుతూ గణేష్ మండపాల ఏర్పాటుకు ప్రభుత్వం కొత్త వెబ్‌సైట్ ఏర్పాటు చేయడం హర్షణీయమని, అయితే చలానాలు చెల్లించాలని తీసుకున్న నిర్ణయాన్ని తాము ఖండిస్తున్నామన్నారు. మతపరమైన వేడుకలపై ఆంక్షలు విధించి పన్నులు వసూలు చేయడం బ్రిటీష్ పాలనను గుర్తుకు తెస్తుందన్నారు. మీరు ఇచ్చే ఆదేశాలను తాము పాటించమన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం అధికంగా మట్టి వినాయక విగ్రహాలనే నగరంలో అధికంగా ఏర్పాటు చేయించామన్నారు. ఈ సమావేశంలో గణేష్ మహోత్సవ కేంద్ర సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండివి.జోగయ్య శర్మ, సహప్రధానకార్యదర్శి ఎస్.రంగస్వామి, వీహెచ్‌పీ జిల్లా నాయకులు మద్దిలేటి, గూడా సుబ్రమణ్యం, సందడి మహేష్, ఏవి.ప్రసాద్, బీజేపీ నాయకులు జంపాల యోగానందచౌదరి, కాశీవిశ్వనాథ్, సమన్వయ కార్యదర్శి అక్కెం విశ్వనాథ్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బి.వేణుగోపాల్

## ఆది పూజ్యాయ.. అనంత శరణాయ..

# కనులపండుగగా వినాయక చవితి

- ★ వాడవాడల కొలువుదీరిన గణపయ్య
- ★ శరణు శరణు గణేషా అంటూ వీక్షణాలు
- ★ ఆకర్షణగా రూ. 54 లక్షల నోట్లతో ధనలక్ష్మి వినాయకుడు

**ఎమ్మిగనూరు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** శివ శివ మూర్తివి గణనాథ.. శివుని కుమారుడవు గణనాథ.. అంటూ భక్తులు వినాయకచవితి వేడుకలు కనుల పండుగగా జరుపుకున్నారు.. దేవత లఅందరిలోనూ ఆదిపూజ్యుడు అయిన విగ్నరాయుడుకి శరణు శరణు అంటూ ప్రదక్షిణలు చేసి పూజలు చేపట్టారు. భక్తులు సమర్పించిన ఉండ్రాళ్లు నైవేద్యంతో బొజ్జగణపయ్య మొక్కులు తీర్చుకున్నారు. వాడ వాడల, గ్రామగ్రామాన వినాయక విగ్రహాలు కొలువుదీరాయి.. శనివారం ఉదయం నుండి చవితి వేడుకల్లో భక్తులతో వినాయక మండపాలు కిటకిటలాడాయి. ఎమ్మిగనూరు పట్టణంలో కోర్టు రోడ్డునందు దనలక్ష్మి వినాయకుడిని ఏర్పాటు చేశారు.. కొత్తనోట్ల దాదాపు 54 లక్షల రూపాయలు మండపం అలంకారణకు అలంకరించారు. అక్కడి అలంకారణ చూడముచ్చటగా భక్తులకు కనువిందు చేస్తుంది. కొండవీడు ప్రాంతంలో రుదాక్షల బాల వినాయకుడు చూపరులను ఆకట్టుకుంటుంది.. అలాగే సోమప్ప నగర్ లో సాలిగ్రామాలతో చేసిన గణపయ్యను చూసి తరించిపోతన్నారు. శివ కూడలి నందు , తేరుబజారు, ఎస్ఎస్‌ట్యాంకు రోడ్డు, ఎస్‌బిహెచ్ కాలనీ తో పాటు లక్ష్మిపేట ప్రాంతాల్లో వినాయక మండలి వారు భారి ఎత్తున విగ్రహాలు కొలువు దీర్చారు. ఆయా మండపాల్లో ఎమ్మెల్యే బివి జయనాగేశ్వరరెడ్డి శనివారం వినాయకచవితి పూజల్లో పాల్గొని తీర్థ , ప్రసాదాలు అందుకున్నారు. రెండవరోజు ఆదివారం కూడా వినాయక మండపాలు భక్తుల దర్శనంతో పులకించిపోయ్యాయి,

**నేడు పార్వతి పుత్రుని నిమజ్జనం..**

ఎమ్మిగనూరు నియోజకవర్గంలో గణపతి నిమజ్జనం నేడు నిర్వహిస్తారు.. పట్టణంతో పాటు అన్ని గ్రామాల్లోను మండల కేంద్రాల్లోనూ వినాయకుని నిమజ్జనం చేపడతారు.పార్వతీ పుత్రులు అయిన గణనాథున్ని మూడురోజులు పూజలు అందించి వివిద ప్రాంతాల్లో గంగ ఒడిలోకి గణనాథున్ని ఐక్యం చేస్తారు.

ఎమ్మిగనూరు పట్టణంలో వినాయకుని నిమజ్జనం కోసం ప్రతి వినాయకుడు తుంగభద్ర దిగువ కాలువ ( ఆదోని రోడ్డు) లో చెయ్యడానికి ఏర్పాట్లు చేస్తున్నారు మున్సిపల్ కమీషనర గంగిరెడ్డి, డిఈ మనోహర్‌రెడ్డిలు అక్కడ బారీక్రేడులు ఏర్పాటు చేయడం జరిగింది. పట్టణంలో 155, ఎమ్మిగనూరు మండలంలో 93, నందవరం 65, గోనెగండ్ల 50 వినాయక మండపాల నుండి నేడు గణనాథుల నిమజ్జనం చేయనున్న నేపద్యంలో ఎమ్మిగనూరు పట్టణ , రూరల్ సిఐలు సురేంద్రరెడ్డి, విక్రమసింహాలు గట్టిపోలీస్ బందోబస్తు నిర్వహిస్తున్నారు.



